

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## ఎమ్మెల్సీ విజేతలెవరో తేలేది నేడే

- పట్టభద్రుల ఎమ్మెల్సీలుగా తమ విజయం ఖాయమని కూటమి అభ్యర్థుల ధీమా
- ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలే గెలిపిస్తాయని నమ్మకం

4



ఉయ్యూరులో ఆదివారం జరిగిన టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ వై.వి.బి రాజేంద్రప్రసాద్ కుమార్తె స్నేహ, రాజేష్ నిశ్చితార్థానికి హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

### టీడీపీ నేత బీద రవిచంద్ర యాదవ్ కుమారుడి వివాహ రిసెప్షన్‌కు హాజరైన మంత్రి నారా లోకేష్



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ కుమారుడి వివాహ రిసెప్షన్‌కు విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. శంషాబాద్‌లోని ఫోర్ట్ గ్రాండ్‌లో ఆదివారం ఏర్పాటుచేసిన వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైె నూతన వధూవరులు గోకుల్ రిష్వంత్, దివ్యలను ఆశీర్వదించారు. వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న నూతన దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# పగిలిన పాపాల పుట్ట

## వైపీఎస్ అధికారి సునీల్‌కుమార్‌పై వేటు

- నిబంధనలకు విరుద్ధంగా విదేశీ పర్యటనలు
- సీఐడీ మాజీ చీఫ్ సస్పెన్షన్
- సీఐడీ డీజీగా అనేక అడ్డగోలు పనులు
- కస్టడీలో రఘురామకు చిత్రహింసల కేసులో కీలక సూత్రధారి
- అక్రమ అరెస్టులు, కస్టడీలో టార్చర్ పనితీరుగా మార్చుకున్న ఘనుడు
- బాధితుల్లో టీడీపీ నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలు

2



# మహిళలకు చంద్రబాబు మరో శుభవార్త

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 8 నుంచి కుట్టు శిక్షణ కేంద్రాలు ప్రారంభం
- రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ...
- నిష్ణాతుల ఆధ్వర్యంలో 90 రోజుల పాటు టైలరింగ్‌లో శిక్షణ
- బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ
- 1,02,832 మహిళా లబ్ధిదారుల ఎంపిక
- శిక్షణ అనంతరం కుట్టు మిషన్ల పంపిణీ
- రూ.255 కోట్ల వ్యయం
- చంద్రన్న పాలనలోనే మహిళా సంక్షేమం
- స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోండి
- మహిళలకు మంత్రి సవిత పిలుపు



3



# మరో ఎన్నికల హామీ నెరవేర్చిన ప్రభుత్వం

- ఇళ్ల వద్దనే శాశ్వత కులధ్రువీకరణ పత్రాలు అందజేత
- కార్యాలయాల చుట్టూ తిరిగే కష్టాలకు చెల్లు
- రెవెన్యూ మంత్రి అనగాని వెల్లడి

4

# విద్యార్థులకు విద్య, ఆరోగ్యం, భద్రత



- సంక్షేమ హాస్టళ్లపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.143 కోట్లతో హాస్టళ్లల్లో మరమ్మతులు
- పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలి
- టెన్త్, ఇంటర్ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి డోలా

3

# పగిలిన పాపాల పుట్ట

## ఐపీఎస్ అధికారి సునీల్‌కుమార్‌పై వేటు

- సీఐడీ మాజీ చీఫ్ సస్పెన్షన్
- నిబంధనలకు విరుద్ధంగా విదేశీ పర్యటనలు
- సీఐడీ డీజీగా అనేక అడ్డగోలు పనులు
- కస్టడీలో రఘురామకు చిత్రహింసల కేసులో కీలక సూత్రధారి
- అక్రమ అరెస్టులు, కస్టడీలో టార్చర్ పనితీరుగా మార్చుకున్న ఘనుడు
- బాధితుల్లో టీడీపీ నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలు



అమరావతి (చైతన్యరథం): జగన్ సీఎంగా ఉన్న సమయంలో ఐపీఎస్ అధికారిని అన్న సంగతిని మర్చిపోయి వైసీపీకి సేవ చేసి ఘోరమైన తప్పులకు పాల్పడిన వై (ఐ)పీఎస్ అధికారి, సీఐడీ మాజీ డీజీ పీవీ సునీల్ కుమార్‌ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో చట్టాలను లెక్కచేయకుండా, ఆనాటి ప్రభుత్వ పెద్దలు చెప్పినట్లుగా నడుచుకుని ఐపీఎస్ పదవి ముసుగులో అనేక అరాచకాలకు కేంద్ర బిందువుగా నిలిచారని సునీల్‌కుమార్‌పై ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వం మారినప్పటి నుండి ఆయనకు పోస్టింగ్ లేదు. పలు అంశాల్లో ఆయన చేసిన నేరాలపై విచారణ జరుగుతోంది. ఇలాంటి సమయంలో ఆయన సర్వీస్ నిబంధనలు ఉల్లంఘించి అనుమతులు లేకుండా విదేశీ పర్యటనలు చేసినట్లుగా గుర్తించారు. ప్రభుత్వం నుండి సరైన అనుమతులు లేకుండా పలుమార్లు విదేశీ పర్యటనలు చేసినందుకుగాను ఆయనను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. సునీల్‌కుమార్ సీఐడీ చీఫ్‌గా సమయంలో 2019 నుంచి 2024 వరకు ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లడం.. అదే విధంగా విదేశాలకు వెళ్లే సమయంలో కొన్ని పర్యటనలకు అనుమతి తీసుకున్నప్పటికీ ప్రయాణ ప్రణాళికలకు విరుద్ధంగా వేరే దేశాలకు వెళ్లారని ఆరోపణలు వచ్చాయి. దీనిపై ప్రభుత్వం విచారణ జరిపించింది. ప్రాథమిక సాక్ష్యాధారాలు నిర్ధారణ కావడంతో సునీల్ కుమార్‌ను సస్పెండ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

విదేశీ ప్రయాణానికి వెళ్లే ఐపీఎస్ అధికారులు ముందుగా ప్రభుత్వ అనుమతి తీసుకోవడం తప్పనిసరి. ఇది పరిపాలనా బాధ్యతను నిర్ధారించడంతో పాటు భద్రతా పరమైన సమస్యలను నివారించేందుకు అవసరం. పోలీస్ శాఖలో క్రమశిక్షణ అత్యంత ప్రాముఖ్యమైనది. అధికారి అనుమతి లేకుండా విదేశీ ప్రయాణం చేయడం నిబంధనలకు వ్యతిరేకం. ఐపీఎస్ అధికారి విదేశాలకు అనుమతి లేకుండా వెళ్లడం వల్ల రహస్య సమాచారం, నిఘా నివేదికలు, విచారణల గురించిన అంశాలు బయటకు పొక్కే ప్రమాదం ఉంది. దీనిని జాతీయ భద్రతకు విఘాతం కలిగించే చర్యగా పరిగణిస్తారు. సస్పెన్షన్ కాలంలో ఆయన ప్రధాన కార్యాలయం విజయవాడగా నిర్ణయించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయాన్ని వీడిచి వెళ్లరాదని ఆదేశించారు.

### విచారణలో వెల్లడయిన అంశాలు

2024 ఫిబ్రవరిలో జార్జియా పర్యటనకు అనుమతి తీసుకుని, ప్రభుత్వానికి ఇచ్చిన సమాచారానికి విరుద్ధంగా దుబాయ్‌లో సునీల్ కుమార్ పర్యటించారు.

2023 సెప్టెంబర్ 2వ తారీఖున ప్రభుత్వ అనుమతి లేకుండా రహస్యంగా ఎమిరేట్స్ విమానం EK 525 లో హైదరాబాద్ నుండి స్వీడన్ దేశం వెళ్లి 2023 సెప్టెంబర్ 11న ఎమిరేట్స్ విమానం EK 526లో హైదరాబాద్ తిరిగివచ్చారు.

2023 ఫిబ్రవరి 1న హైదరాబాద్ నుండి EK 525 విమానం లో దుబాయి మీదగా అమెరికా వెళ్లి 2023 ఫిబ్రవరి 28న EK 524 విమానంలో అమెరికా నుండి హైదరాబాద్‌కు దుబాయ్ మీదగా తిరిగి వచ్చారు. అయితే ఈ పర్యటనకు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి తీసుకోలేదు.

2022 డిసెంబర్ 14 నుండి 19 వరకు జార్జియా పర్యటనకు అనుమతి తీసుకుని దుబాయ్‌లో పర్యటించారు.

2021 అక్టోబర్ 2న EK 525 విమానంలో హైదరాబాద్ నుండి దుబాయ్ వెళ్లి అక్టోబర్ 10 న EK 524 విమానంలో తిరిగి హైదరాబాద్ వచ్చారు. ఈ పర్యటనకు ప్రభుత్వ అనుమతి లేదు.

2019 డిసెంబర్ 21 నుండి 2020 జనవరి 4 వరకు అమెరికాలో పర్యటించేందుకు అనుమతి తీసుకుని అనుమతులకు విరుద్ధంగా యునైటెడ్ కింగ్డమ్ లో పర్యటించారు.

ఇలా పలుమార్లు ప్రభుత్వ అనుమతులు ఉల్లంఘించి, ప్రభుత్వం నుండి అనుమతులు లేకుండా కొన్నిసార్లు విదేశీ పర్యటనలు చేసిన నేపథ్యంలో సునీల్ కుమార్‌ను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఒక ఐపీఎస్ అధికారి ఇంత రహస్యంగా విదేశీ పర్యటనలకు వెళ్లాల్సిన అవసరం ఏమిటో, ఎవరి పనులను చక్కబెట్టేందుకు వెళ్లారో తేలాల్సి ఉంది.

విదేశీ పర్యటనలతో పాటు సునీల్ కుమార్‌పై పలు తీవ్రమైన ఆరోపణలు కూడా ఉన్నాయి. ఆయన వైసీపీ కండువా కప్పుకోలేదు కానీ ఆ పార్టీ నేతల కంటే ఎక్కువగా జగన్‌కి వీర విధేయుడుగా పనిచేశారు. నాడు నరసాపురం ఎంపీగా ఉన్న ప్రస్తుత ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణరాజుపై సీఐడీ కస్టడీలో థర్డ్ డిగ్రీ ప్రయోగం జరిగిన సమయంలో సునీల్ కుమారే సీఐడీ చీఫ్‌గా ఉన్నారు. సునీల్ ఆధ్వర్యంలోనే రఘురామను కస్టడీలో చిత్రహింసలకు గురిచేశారు. తనకు సన్నిహితంగా ఉన్న కామేపల్లి తులసిబాబు అనే వ్యక్తిని సీఐడీ కార్యాలయానికి సునీల్ పిలిపించి, రఘురామ గుండెలపై కూర్చోబెట్టి ఆయనను చంపేసేందుకు యత్నించారన్న ఆరోపణలు కూడా సునీల్ పై ఉన్నాయి. అంతకుముందు కూడా సునీల్ కుమార్ పలు అరాచకాలకు పాల్పడ్డారు. చాలా మందిని నిర్బంధించి థర్డ్ డిగ్రీ ప్రయోగించేలా దగ్గరుండి అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారంటూ వృద్ధులను, టీడీపీ నాయకులను, చివరికి మహిళలను కూడా అడ్డగోలుగా అరెస్ట్ చేసి, తీవ్రంగా హింసించారు. ఇక ఐపీఎస్ అధికారిగా ఉంటూనే ఓ మతాన్ని ప్రమోట్ చేస్తూ సునీల్ పలు పోస్టులను సోషల్ మీడియాలో పెట్టారు. ఈ విషయంపైనా గతంలోనే పలు వివాదాలు రేగాయి. ఇన్నేసి వివాదాల నేపథ్యంలో సునీల్ పై సస్పెన్షన్ వేటు పడటం గమనార్హం.

# సకల పాపాల సజ్జలకు అరెస్ట్ భయం!

- పోసాని వాంగ్మూలంతో మొదలైన వణుకు
- ముందస్తు బెయిల్ కోసం హైకోర్టుకు



అమరావతి (చైతన్యరథం): వైసీపీ హయాంలో తెర వెనుకనుండి అన్ని వ్యవహారాలను నడిపించి, సకల శాఖల మంత్రిగా ముద్రపడిన సజ్జల రామకృష్ణారెడ్డి ఇప్పుడు అరెస్ట్ భయంతో వణికిపోతున్నారు. అప్పట్లో సకల శాఖల, సకల పాపాల్లో భాగస్వామి అయిన సజ్జలకు నేడు అరెస్ట్ భయం పట్టుకుంది. అనేక సినిమాలకు మాటలు రాసిన స్క్రిప్ట్ రైటర్ పోసాని కృష్ణ మురళికి బూతుల స్క్రిప్ట్ రాసిచ్చి మీడియా ముందు చదివించిన సజ్జల రామకృష్ణారెడ్డి, దానిని సోషల్ మీడియాలో వైరల్ చేసిన ఆయన తనయుడు భార్గవరెడ్డి.. తమ పేర్లు బయటకు రావటంతో అరెస్టు నుండి తప్పించుకునేందుకు హైకోర్టు మెట్లెక్కారు. ముందస్తు బెయిల్ ఇవ్వాలని అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు.

టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేష్, పవన్‌కల్యాణ్‌లను దూషించిన కేసులో సినీ నటుడు, వైసీపీ నేత పోసాని కృష్ణ మురళి అరెస్టు అయిన విషయం తెలిసిందే. విచారణలో సజ్జల రామకృష్ణా రెడ్డి స్క్రిప్ట్ ప్రకారమే తాను నడుచుకున్నానని పోసాని చెప్పారు. అంతేకాదు తాను మాట్లాడిన వీడియోలను సజ్జల కుమారుడు సజ్జల భార్గవ రెడ్డి సోషల్‌మీడియాలో వైరల్ చేశారని పోలీసుల ముందు ఒప్పుకున్నారు. పోసానిపై అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి పీఎస్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 17కుపైగా కేసులు నమోదయ్యాయి. పోసాని నేరాన్ని ఒప్పుకుంటూ వాంగ్మూలం ఇవ్వడంతో..సజ్జలతో పాటు ఆయన కుమారుడు భార్గవలో ఆందోళన మొదలైంది. ఈ నేపథ్యంలోనే ఇద్దరూ కోర్టును ఆశ్రయించారు. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీసులు నమోదుచేసిన కేసులో తమను అరెస్ట్ చేస్తారనే ఆందోళన ఉందని, ముందస్తు బెయిల్ మంజూరుచేయాలని కోర్టును కోరారు.

వైసీపీలో సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని అరెస్ట్ చేస్తే పెద్దగా పట్టించుకోని వైసీపీ నేతలు, పోసానిని అరెస్ట్ చేస్తే ఎందుకు అంత ఆందోళన చెందుతున్నారో స్పష్టమవుతోంది. వంద సినిమాలకు మాటలు రాసిన పోసానికి అటు రాజకీయాల్లోనూ, ఇటు సినిమాల్లోనూ వాడతగని అసభ్య పదజాలంతో తయారు చేసిన స్క్రిప్ట్ ఇచ్చి మీడియా ముందు మాట్లాడించింది సజ్జలే అనేది తేలిపోయింది. పార్టీ, ప్రభుత్వం అనే తేడా లేకుండా జనం డబ్బులతో జీతభత్యాలు తీసుకొంటూ సజ్జల చేసిన అకృత్యాలు అన్నీఇన్నీ కావు. ఇప్పుడు ఒక్కో పాపపు పుట్ట పగులుతుంటే.. బెంబేలెత్తిపోతున్నారు. పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో సజ్జల అండ్ సన్స్ పేర్లను పోసాని బయటపెట్టారు. ఒకవేళ పోలీసులు కస్టడీకి తీసుకొని గట్టిగా విచారిస్తే మరింకెందరి పేర్లు, ఇంకెన్ని రహస్యాలు బయట పెట్టేస్తారో, పెడితే వైసీపీలో చాలా మంది చిక్కుల్లో పడతామనే ఆందోళన చెందుతున్నారు. పోసాని స్టేట్‌మెంట్ బయటకు రాగానే సజ్జల అండ్ సన్స్ ముందస్తు బెయిల్ పిటిషన్ వేయడమే ఇందుకు నిదర్శనం.




# బడ్జెట్ పద్దులపై అసెంబ్లీలో నేడు చర్చ

అమరావతి (చైతన్యరథం): అసెంబ్లీలో సోమవారం 2025-26 బడ్జెట్ పద్దులపై చర్చ జరగనుంది. అదే విధంగా మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌ను మంత్రి నారాయణ సభలో ప్రవేశపెడతారు. ఏపీ ఫిల్మ్ అండ్ టెలివిజన్ వార్షిక నివేదికను మంత్రి కందుల దుర్గేష్ సభలో ప్రవేశపెడతారు.

# మహిళలకు చంద్రబాబు మరో శుభవార్త

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 8 నుంచి కుట్టు శిక్షణా కేంద్రాలు ప్రారంభం
- రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లోనూ...
- నిష్ణాతుల ఆధ్వర్యంలో 90 రోజుల పాటు టైలరింగ్‌లో శిక్షణ
- బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ
- 1,02,832 మహిళా లబ్ధిదారుల ఎంపిక
- శిక్షణ అనంతరం కుట్టు మిషన్ల పంపిణీ
- రూ.255 కోట్ల వ్యయం
- చంద్రన్న పాలనలోనే మహిళా సంక్షేమం
- స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోండి
- మహిళలకు మంత్రి సవిత పిలుపు



అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మహిళలకు మరో శుభవార్త తెలిపింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆర్థిక మేలు కలిగేలా నిర్ణయం తీసుకుంది. టైలరింగ్‌లో మహిళలకు శిక్షణ అందజేసి, వారికి కుట్టు మిషన్లు ఉచితంగా అందజేయనుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడుతూ, ఇప్పటికే సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మహిళలకు ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్న విషయం తెలిసిందే. తాజాగా టైలరింగ్‌లో శిక్షణ అందజేసి, ఉచితంగా కుట్టుమిషన్లు ఇవ్వాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించడంపై ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. సమాజాభివృద్ధిలో మహిళలే కీలకమని గుర్తించిన టీడీపీ ప్రభుత్వాలు...వారి సాధికారితకు, ఆత్మగౌరవానికి, సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యమిస్తున్నాయి. నాడు అన్న ఎన్టీఆర్ ఆస్తిలో మహిళలకు సమాన హక్కులు కల్పించడంతో పాటు రాజ్యాధికారంలోనూ భాగస్వాములను చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు కూడా అన్నింటా మహిళలకు ప్రథమ ప్రాధాన్యమిస్తున్నారు. ఇళ్ల పట్టాలను మహిళల పేరునే మంజూరు చేస్తున్నారు. ఇళ్ల నిర్మాణాలు కూడా వారి పేరు మీదనే చేపడుతున్నారు. విద్య, ఉద్యోగావకాశాల్లో మహిళలకు 33.33 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కూడా సీఎం చంద్రబాబుదే. మహిళల అభ్యున్నతికి వెన్నంటి ఉంటూ భరోసా కల్పిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు వారికి ఆర్థికాభ్యున్నతి కల్పించాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా స్వయం ఉపాధి పథకాల్లోనూ మహిళలకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. ఇంటి పట్టున ఉండే మహిళలకు ఆర్థిక భరోసా కలిగేలా టైలరింగ్ లో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. కేవలం శిక్షణ ఇవ్వడమే కాకుండా వారికి కుట్టుమిషన్లను కూడా ఉచితంగా అందజేయనున్నారు. ఈ నెల ఎనిమిదో తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా లబ్ధిదారులకు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణా కేంద్రాలు ప్రారంభంకానున్నాయి.

### 1,02,832 మహిళా లబ్ధిదారుల ఎంపిక

రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజక వర్గాల్లోనూ బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సామాజిక వర్గానికి చెందిన 1,02,832 మహిళా లబ్ధిదారులకు కుట్టు మిషన్లు అందజేయాలని సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రూ.255 కోట్లను ప్రభుత్వం వెచ్చిస్తోంది. బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా 46,044 మందికి, ఈడబ్ల్యూఎస్ సామాజిక వర్గానికి చెందిన 45,772 మందికి, కాపు కార్పొరేషన్ ద్వారా అదే సామాజిక వర్గానికి చెందిన 11,016 మందిని ఎంపిక చేయనున్నారు. ఇప్పటికే లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం చివరి దశకు చేరుకుంది.

### 90 రోజుల పాటు శిక్షణ.. ఉచితంగా కుట్టు మిషన్లు

మహిళలకు భవిష్యత్తుపై భరోసా లభించేలా టైలరింగ్‌లో శిక్షణ ఇవ్వాలని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించింది. 90 రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగనుంది. తూతూ మంత్రంగా కాకుండా టైలరింగ్‌లో నిష్ణాతులైన వారితో మహిళలకు శిక్షణ ఇవ్వనున్నారు. నేటి తరం అభిరుచులకు అనుగుణంగా దుస్తుల తయారీలో ఈ శిక్షణ కొనసాగనుంది. శిక్షణ అనంతరం లబ్ధిదారులకు ఉచితంగా కుట్టుమిషన్లు అందజేయనున్నారు. శిక్షణ ద్వారా ప్రావీణ్యం పొందిన మహిళలు సొంతంగా ఆదాయం ఆర్జిస్తూ, తమ కుటుంబాలకు తద్వారా సమాజానికి ఆసరాగా నిలవాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు ధ్యేయం.

### మహిళల ఆర్థిక స్వేచ్ఛకు మరెన్నో పథకాలు

సంపద సృష్టిలో మహిళలను భాగస్వాములను చేసేందుకు చంద్రన్న ప్రభుత్వం వారిని వివిధ వృత్తుల్లో ప్రోత్సహిస్తోంది. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేవలం టైలరింగ్ శిక్షణతోనే సరిపెట్టకుండా ఈవెంట్ మేనేజ్‌మెంట్ నిర్వహణ యూనిట్ల ఏర్పాటులోనూ మహిళలకే ప్రాధాన్యమిస్తున్నారు. వాటితో పాటు బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు కార్పొరేషన్ల ద్వారా అమలు చేసే స్వయం ఉపాధి పథకాల అమలులోనూ మహిళలకు అవకాశం కల్పిస్తున్నారు. డెయిరీ, గొర్రెల వంటి యూనిట్లతో పాటు జనరిక్ మెడికల్ షాపుల ఏర్పాటులోనూ ముందుకొచ్చిన మహిళా లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది.

### హామీల అమలు దిశగా..

ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు. ఇప్పటికే ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని అమలు చేస్తుండగా, ఈ విద్యా సంవత్సరం నుంచే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయనున్నారు. కూటమి ప్రభుత్వం 2025-26 బడ్జెట్‌లో తల్లికి వందనం పథకానికి రూ.9,407 కోట్లు కేటాయించింది. ఈ పథకం ద్వారా.. ప్రతీ కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికీ సంవత్సరానికి రూ.15,000 చొప్పున ఇస్తాం అని చెప్పింది. 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థులందరికీ నగదు ఇస్తాం అని స్పష్టం చేసింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకుంటోంది. ఈ మేరకు మే నెలలో విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ఈ నగదను జమ చేయనున్నారు.

### చంద్రన్న పాలనలో మహిళా సంక్షేమం: మంత్రి సవిత

సమాజాభివృద్ధిలో మహిళల పాత్రే కీలకమని నమ్మిన వ్యక్తి సీఎం చంద్రబాబు అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చిల్లర దుకాణాలు, కుట్టు శిక్షణ, అగరబత్తీలు, పామాయిల్, తదితర చిన్నపాటి వ్యాపారాల వైపు నడిపిస్తూనే... ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కొండపల్లి బొమ్మలు, మంగళగిరి, ధర్మవరం చీరలు, పూతరేకులు, చెక్క బొమ్మలు, పిల్లల ఆట బొమ్మల తయారీలో భాగస్వాములను చేస్తోందన్నారు. దీనిలో భాగంగా ఈ నెల ఎనిమిదో తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 1,02,832 మహిళలకు టైలరింగ్ శిక్షణ అందజేసి, కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నామన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యసాధనలో భాగంగా తమవంతు సంపద సృష్టిలో భాగస్వాములు కావాలని మంత్రి సవిత కోరారు.

# విద్యార్థులకు విద్య, ఆరోగ్యం, భద్రత

- సంక్షేమ హాస్టళ్లపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.143 కోట్లతో హాస్టళ్లల్లో మరమ్మతులు
- పరీక్షల్లో 100 ఉత్తీర్ణతే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలి
- టెన్త్, ఇంటర్ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి డోలా



ఒంగోలు (చైతన్యరథం): పేదరికాన్ని ఎదిరించి ఉన్నత విద్యావంతునిగా ఎదిగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులందరూ ఉన్నత స్థితిలో నిలవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి పిలుపునిచ్చారు. తల్లిదండ్రుల ఆశలను, ఆకాంక్షలను నెరవేర్చేలా పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలని సూచించారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులతో ఆదివారం ప్రకాశం జిల్లా తూర్పునాయుడుపాలెంలోని తన స్వగృహం నుంచి మంత్రి జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ విద్యతోనే మెరుగైన భవిష్యత్తు సాధ్యమన్నారు. అందుకే విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హాస్టళ్ళ మరమ్మతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.143 కోట్లను మంజూరు చేసిందని, ప్రకాశం జిల్లాకు 13 కోట్ల రూపాయలను మంజూరు చేసిందన్నారు. అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో అంబేద్కర్ విగ్రహాన్ని పెడతామన్నారు.

వీటితోపాటు ఒంగోలులోని సంతపేటలో రూ.6.50 కోట్లతో బాలికల హాస్టల్, సంతనూతలపాడులో రూ.2 కోట్లతో బాలుర హాస్టల్, చీమకుర్తిలో రూ.2 కోట్లతో బాలికల హాస్టల్, ఒంగోలులోని సక్కుబాయమ్మ ప్రభుత్వ కాలేజీలో రూ.5.50 కోట్లతో బాలికల హాస్టల్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. సక్కుబాయమ్మ కాలేజీ విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అప్పటివరకు పరివర్తన భవనంలో వారికి ఆశ్రయం కల్పించడానికి 60 లక్షల రూపాయలతో మరమ్మతులు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పించి ఉత్తమ విద్య, నాణ్యమైన భోజనం పెట్టడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ఉపయోగించుకొని మంచి మార్కులతో అందరూ ఉత్తీర్ణులు కావాలని మంత్రి సూచించారు. అందుకే విద్యార్థుల్లో ధైర్యం నింపేలా నేరుగా తానే మాట్లాడుతున్నట్లు చెప్పారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులు ప్రతిభ చాటాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం అని మంత్రి తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు అవసరమైన ఆల్ - ఇన్ - వన్ గైడ్లు ఇచ్చామని, పదవ తరగతితో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం అవసరమైన చోట ట్యూటర్లను కూడా పెట్టామని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి బి.పి.టి.(సన్న) బియ్యంతో భోజనం పెడతామని, అన్ని హాస్టళ్లలో మంచినీటి కోసం ఆర్వో ప్లాంట్లు పెడతామని, సకాలంలో ట్రంకు పెట్టెలు, దుప్పట్లు, టవల్స్ ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. హాస్టళ్లలో ఉంటున్న పేద విద్యార్థులకు ప్రభుత్వమే గార్డియన్ అని మంత్రి చెప్పారు. వారి రక్షణకు, భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. హాస్టళ్లలో పరిస్థితి మెరుగుపర్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థుల మిస్సింగ్ కేసులను త్వరగా ఛేదించామన్నారు.

వెల్ఫేర్ ఆఫీసర్లు , వార్డెన్లు కూడా ప్రతి ఒక్క విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మంత్రి ఆదేశించారు. లోగేడులో ఉన్న విద్యార్థులు కూడా మెరుగైన మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా చూడాలని, పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సమయం ఉన్నందున ప్రతి నిమిషాన్నీ సద్వినియోగం చేసుకుని ఆత్మవిశ్వాసంతో సన్నద్ధమయ్యేలా చేయాలని సూచించారు. స్టడీ అవర్స్ పై మరింత దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రతిభగల విద్యార్థులతో గురుకుల కాలేజీల్లో అడ్మిషన్లకు దరఖాస్తు చేయించాలని అధికారులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. సింగరాయకొండ గురుకుల కాలేజీలో డిగ్రీ కోర్సులు కూడా ప్రవేశపెడుతున్న విషయాన్ని ప్రస్తావించారు. కేవలం చదువే కాకుండా విద్యార్థులకు అవసరమైన వినోదం కోసం రిక్రియేషన్ సౌలభ్యాన్ని కూడా అందుబాటులోకి తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలోని వివిధ హాస్టళ్లలో జరుగుతున్న మరమ్మతు పనులను కూడా ఈ సందర్భంగా మంత్రి వీక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న ఏ.పీ.ఈ.డబ్ల్యు.ఐ.డీ.సీ. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్ బాబుకు ఈ పనులకు సంబంధించి మంత్రి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

చైతన్యరథం

# ఎమ్మెల్సీ విజేతలెవరో తేలేది నేడే

- రెండు గ్రాడ్యుయేట్, ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు నేడు కౌంటింగ్
- ఓట్ల లెక్కింపునకు విస్తృత ఏర్పాట్లు
- పట్టభద్రుల ఎమ్మెల్సీలుగా తమ విజయం ఖాయమని కూటమి అభ్యర్థుల ధీమా
- ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలే గెలిపిస్తాయని నమ్మకం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో గత నెల 27న జరిగిన ఎమ్మెల్సీ స్థానాల కౌంటింగ్ సోమవారం జరగనుంది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా గుంటూరు జిల్లాలోని రెండు గ్రాడ్యుయేట్ స్థానాలకు, ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉమ్మడి కృష్ణా, గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారి, గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మి పరిశీలించారు. గుంటూరులోని ఏసీ కళాశాలలో ఓట్ల లెక్కింపు సిబ్బంది, సూపర్‌వైజర్లు, ఇన్చార్జ్‌లు, పర్యవేక్షణ అధికారులకు శిక్షణ నిర్వహించారు. ఓట్ల లెక్కింపునకు 28 టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు. అదేవిధంగా ఉమ్మడిగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ఏలూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జరగనుంది. అధికారులు అక్కడ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఓట్ల లెక్కింపు కోసం 28 టేబుళ్లను ఏర్పాటుచేయగా, 17 రౌండ్లలో లెక్కింపు జరగనుంది. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు విశాఖ ఆంధ్ర యూనివర్సిటీలోని ట్రిపుల్-ఈ బిల్డింగ్ లో జరగనుంది.



### గెలుపుపై కూటమి అభ్యర్థుల ధీమా

ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలు, గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, పేరాబత్తుల రాజశేఖరం తమ గెలుపుపై గట్టి నమ్మకంతో ఉన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తోంది కాబట్టే పట్టభద్రులు తమకు ఘన విజయాన్ని అందించబోతున్నారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యర్థులెవరనేది కాదు ప్రగతికి ఓటేయాలని తాము చేసిన విజ్ఞప్తికి పట్టభద్రులు సానుకూలంగా స్పందించారని చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టిన అభివృద్ధి పనులే తమకు అఖండ విజయాన్ని అందిస్తాయని అంటున్నారు.

### భారీగా పోలింగ్..లెక్కింపులో జాప్యం

ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు, సాధారణ ఓట్ల లెక్కింపునకు చాలా తేడా ఉంటుంది. ఓటర్లు ప్రాధాన్యత క్రమంలో ఓటు వేశారు. మొదటి ప్రాధాన్యత ఓటుతో ఏ అభ్యర్థికైనా మొత్తం చెల్లుబాటు అయిన ఓట్లలో సగానికంటే ఎక్కువ వస్తే విజేతగా ప్రకటిస్తారు. అదెలాగంటే మొత్తం చెల్లుబాటు అయిన ఓట్లు లక్ష అనుకుందాం.. వాటిలో గెలిచిన వారికి 50వేల ఒక ఓటు రావాలి. అంటే సగం కంటే ఒక్కటి ఎక్కువ అన్నమాట. మొదటి ప్రాధాన్యత ఓటుతో ఏ అభ్యర్థి ఈ మార్కు చేరుకోకపోతే ఎలిమినేషన్ ప్రక్రియ అవలంబిస్తారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల సంఖ్యను బట్టి అభ్యర్థుల ఆరోహణ క్రమంలో జాబితాను సిద్ధం చేస్తారు. ఈ జాబితాలో అతి తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థులను గుర్తించి వరుసగా ఎలిమినేట్ చేస్తారు. జాబితాలో ఉన్న అభ్యర్థుల్లో ఎవరో ఒకరు గెలుపు మార్కును చేరుకునే వరకు ఈ ఎలిమినేషన్ ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుంది. ఈసారి భారీ సంఖ్యలో అభ్యర్థులు బరిలో నిలిచిన నేపథ్యంలో లెక్కింపునకు ఎంత సమయం పడుతుందో చూడాలి.

ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో 69.57 శాతం మేర భారీ పోలింగ్ నమోదయింది. ప్రధాన పోటీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు మధ్యనే నెలకొంది. ఈ నియోజకవర్గంలో 2019లో 50.95 శాతం శాతం పోలింగ్ నమోదుకాగా.. ఈసారి రికార్డు స్థాయిలో 69.57 శాతం ఓట్లు పోలయ్యాయి. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 69.49 శాతం పోలింగ్ జరిగింది. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం, పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులు మధ్యనే పోటీ ఉంది. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 92.40 శాతం పోలింగ్ నమోదయింది. కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో 6 లక్షల 62 వేల మంది పట్టభద్రులు ఈ ఎన్నికల్లో ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఈ రెండు ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో భారీగా పోలింగ్ నమోదైన నేపథ్యంలో లెక్కింపునకు ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంది. ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ స్థానంలో ఫలితం సాయంత్రానికి వెలువడే అవకాశం ఉంది.

# మరో ఎన్నికల హామీ నెరవేర్చిన ప్రభుత్వం

## ఇళ్ల వద్దనే శాశ్వత కులధ్రువీకరణ పత్రాలు అందజేత: రెవెన్యూ మంత్రి అనగాని వెల్లడి

అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం మరో ఎన్నికల హామీని నేరవేర్చింది. 28 లక్షల 62 వేల కుటుంబాలకు శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలను రెవెన్యూ యంత్రాంగం అందజేసింది. సుమోటోగా రెవెన్యూ అధికారులే 34 లక్షల 37 వేల కుటుంబాల డేటాను పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపారు. వీరిలో అర్హులుగా తేలినవారికి వీఆర్వోలు ఇంటింటికెళ్లి శాశ్వత కులధ్రువీకరణ పత్రాలు అందజేశారని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. దాదాపు ఐదు లక్షల కుటుంబాలకు వివిధ కారణాల రీత్యా కుల ధ్రువీకరణ పత్రాలను ఇవ్వలేదు. వీరిలో ఎవరైనా అర్హులు ఉన్నారని అనుకుంటే గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా, ఏపీ మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకున్న వెంటనే రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అక్కడక్కడే కుల ధ్రువీకరణ పత్రాలను అందజేస్తారు.స్కూళ్లు, కాలేజీల్లో ప్రవేశాలకు, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అమలుకు, ప్రభుత్వ పథకాలు అందిపుచ్చుకునేందుకు కులధ్రువీకరణ పత్రాలు ఉపయోగపడతాయి. వీటి కోసం ఇక ఎమ్మార్వో కార్యాలయాల చుట్టూ కులధ్రువీకరణ పత్రాల కోసం తిరగాల్సిన అవసరం లేదని మంత్రి అనగాని స్పష్టం చేశారు. పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు కులం మారదు. కానీ కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ కోసం ఎమ్మార్వో కార్యాలయాలకు ప్రతి ఏటా తిరిగి తెచ్చుకోవాలి. ఇందులో వ్యయప్రయాసలు, ఆ తిప్పలు తిరిగే వారికే తెలుస్తాయి. ఈ ఇబ్బందులు తొలగించి శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు ఇస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు హామీ ఇచ్చారు. దానిని అమలు చేసేందుకు అధికారులను సన్నద్ధం చేశారు. దీంతో ప్రభుత్వ యంత్రాంగం ముందుకు కదిలింది. పారదర్శక విధానంలో సమగ్ర పరిశీలన జరిపి అర్హులైన వారికి ఇళ్ల వద్దనే అందజేశారు.





## బ్లూ ఫాగ్ గుర్తింపు రద్దుపై
# ప్రభుత్వం సీరియస్
### - పునరుద్ధరణ చర్యలకు ఆదేశాలు

అమరావతి (చైతన్యరథం): విశాఖలోని రుషికొండ బీచ్‌కు బ్లూఫ్లాగ్ గుర్తింపును తాత్కాలికంగా ఉపసంహరించిన విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. తక్షణమే పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది.

రాష్ట్రంలో బ్లూఫ్లాగ్ గుర్తింపు పొందిన ఏకైక బీచ్‌గా విశాఖలోని రుషికొండకు పేరుంది.

రుషికొండ వద్ద 600 మీటర్ల తీర ప్రాంతాన్ని బ్లూఫ్లాగ్ బీచ్ గా 2020లో ధ్రువీకరించారు. ఈ గుర్తింపును డెన్మార్కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ సంస్థ అందిస్తుంది. వైసీపీ ప్రభుత్వంలో బీచ్ నిర్వహణ వివాదాస్పదమైంది. 2018లో టీడీపీ ప్రభుత్వంలో రూ.7 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో తీరంలో మౌలిక వసతులు కల్పించారు. ఆ పనులు చేసిన సంస్థే కొద్దిరోజులు నిర్వహణను చేపట్టింది. తర్వాత చాలాకాలం ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ బీచ్‌ను నిర్వహించింది.

రెండేళ్ల క్రితం నిర్వహణను ప్రైవేటు సంస్థకు అప్పగించేశారు. ప్రైవేటు సంస్థ తగిన సిబ్బందిని నియమించక ప్రమాణాల్ని గాలికొదిలేసింది. బీచ్‌లో నిర్వహణ ప్రమాణాలు దిగజారటంతో డెన్మార్క్ సంస్థకు ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో బ్లూ ఫాగ్ గుర్తింపును ఆ సంస్థ తాత్కాలికంగా నిలిపివేసింది. దీనిని కూటమి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది.

ఈ మేరకు అధికారులు స్పందించారు. బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్‌ను రద్దు చేయలేదని, తాత్కాలికంగా మాత్రమే నిలిపివేశారని తెలిపారు. సేఫ్టీ ప్రోటోకాల్స్ అప్‌డేట్ చేయాలని.. బ్లూఫ్లాగ్ ఫౌండేషన్ సూచించిందన్నారు. 2 రోజుల్లో ఆడిట్ తర్వాత బ్లూ ఫాగ్ హోదా పునరుద్ధరిస్తారని తెలిపారు.

# చిరస్మరణీయుడు బచ్చుల అర్జునుడు

మచిలీపట్నం, (చైతన్యరథం): కృష్ణా జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు బచ్చుల అర్జునుడు వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా బచ్చుల అర్జునుడు చిత్రపటానికి రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ బచ్చుల అర్జునుడు బీసీలలో ముద్ర వేయించుకున్న నాయకుడిగా పార్టీకి సేవలందించాడన్నారు. మచిలీపట్నం మున్సిపల్ చైర్మన్‌గా జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శిగా, జిల్లా పార్టీ అధ్యక్షులుగా, శాసనమండలి సభ్యులుగా, జాతీయ పార్టీ క్రమశిక్షణ సంఘం చైర్మన్‌గా పార్టీకి ఎనలేని సేవ చేసిన వ్యక్తి అర్జునుడని, బీసీ నాయకుల్లో గుర్తింపు తెచ్చుకున్న నాయకుడని, పార్టీ నాయకులతో, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ జిల్లా పార్టీ అధ్యక్షునిగా పార్టీ బలోపేతానికి కృషి చేశాడని, గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జిగా ఒక బీసీ నాయకుడు బచ్చుల అర్జునుడును చంద్రబాబు నియమించారన్నారు. అక్కడ వంశీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తనదైన శైలిలో పోరాటాలు చేశాడన్నారు. చంద్రబాబు అర్జునా అని ఆప్యాయతగా పిలిచేవారన్నారు. అటువంటి వ్యక్తి ఈరోజు మనకు లేకపోవడం పార్టీకి, పార్టీలో ఉన్న బీసీలకు తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్, ఎన్టీఆర్, జిల్లా బీసీ గౌడ సాధికారిక కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు, డివిజన్ అధ్యక్షులు గొల్లపూడి నాగేశ్వరరావు, వీరంకి కుటుంబరావు, మహమ్మద్ హఫీజ్ రహిమాన్, యార్లగడ్డ రమేష్,మన్నెం పోతరాజు, గుమ్మడి వెంకటేశ్వరరావు, జలాల్ తదితరులు పాల్గొన్నారు.



# మతి భ్రమించిన బ్రహ్మనాయుడు

**వీరగంధం ప్రశాంత్ ఎద్దేవా**

వినుకొండ, (చైతన్యరథం): మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కి మైండ్ భ్రమించి నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నాడని పల్నాడు జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి వీరగంధం ప్రశాంత్ ధ్వజమెత్తారు. ఇంకా బ్రహ్మనాయుడు అధికారంలో ఉన్నానని భ్రమబడుతున్నాడని ఎద్దేవా చేశాడు. ఇప్పుడు అధికారంలో లేని ప్రతిపక్షంలో ఉన్నబొల్లా బ్రహ్మనాయుడు నోరు అదుపులో పెట్టుకుంటే పద్ధతిగా ఉంటుందన్నారు. బొల్లా బ్రహ్మనాయుడు ప్రెస్ మీట్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లు ఎమ్మార్వో ఆఫీసులు ఎండిఓ ఆఫీసుల్లో తెలుగుదేశం పార్టీ నాయకుల తప్ప వైసీపీ నాయకులను రానివ్వట్లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎందుకు బ్రహ్మాండంగా అన్ని ఆఫీసుల్లో మీ వైసిపి నాయకులు కనబడుతున్నారు ప్రశాంతంగా అన్ని వర్గ ప్రజలు పనులు చేసుకొనిపోతున్నారు. నువ్వు గతంలో ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు పోలీస్ స్టేషన్ లో ఎమ్మార్వో ఆఫీస్‌లో ఎండిఓ ఆఫీసులకి అధికారుల అందరికీ తెలుగుదేశం పార్టీ నాయకులు వస్తే పని చేయొద్దని చెప్పిన మాట మర్చిపోయావా మర్చిపోతే ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకో బ్రహ్మనాయుడు కి తెలియజేస్తున్నానన్నారు, అదేవిధంగా అక్రమ కేసులు గురించి బ్రహ్మనాయుడు మాట్లాడుతుంటే సిగ్గేస్తోందన్నారు. గత ఐదు సంవత్సరాలు నువ్వు ఎమ్మెల్యేగా పరిపాలించి ఎంతోమంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అమాయకులపై తప్పుడు కేసు పెట్టించి జైలుకు పంపించే విషయాలన్నీ మర్చిపోయామనుకుంటున్నావా నువ్వు మర్చిపోయి ఉంటావేమో గాని మేమైతే మర్చిపోలేదన్నారు. నువ్వు చేసిన ప్రతి దానికి కచ్చితంగా చట్టం తన పని చేసుకుంటూ పోతుందన్నారు.

# వేసవి ఎద్దడి నివారణకు ప్రణాళిక

**ఎమ్మెల్యే ఆనంద్‌బాబుకు డీఈ నివేదిక**

గుంటూరు, (చైతన్యరథం): గుంటూరులోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారి విజయ్ కుమార్ వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబును కలసి జాతీయ జల జీవన్ మిషన్ ద్వారా రానున్న వేసవి కాలంలో వేమూరు నియోజకవర్గంలో నీటి ఎద్దడిని నివారించడానికి, ఎన్నికల హామీలలో భాగంగా ప్రతి ఇంటికి స్వచ్ఛ త్రాగు నీరు పంపిణీ కార్యక్రమానికి వేమూరు నియోజకవర్గంలో మండలాల వారీగా ప్రతిపాదనలు అందచేశారు. అమర్తలూరు మండలానికి 561.30 లక్షలు,భట్టిప్రోలు మండలం, 137.00 లక్షలు,కొల్లూరు మండలం, 15.89 లక్షలు, చుండూరు మండలం, 123.80 లక్షలు, వేమూరు మండలం,216.78 లక్షలు, మొత్తం 1054.77 లక్షల పనులకు త్వరలో టెండర్లు పిలిచి ఈ వేసవి కాలం మొదలయ్యే లోపల పనులు పూర్తి చేస్తామని డీఈ ఎమ్మెల్యే ఆనంద్‌బాబుకు వివరించారు.



# నిర్వాసితులకు అండగా ఉంటా

**పురపాలక మంత్రి నారాయణ హామీ**

**మౌలిక వసతులకు ప్రాధాన్యత**

**సీఎం చొరవతో పనుల్లో వేగం**

నెల్లూరు, (చైతన్యరథం): గత ఏడాది పెన్నా తీర ప్రాంతం వెంకటేశ్వరపురం వద్ద రైల్వే బ్రిడ్జి నిర్మాణం కోసం పలువురి ఇళ్లను తొలగించారు. స్థానిక టిడిపి నేతల ద్వారా విషయం తెలుసుకున్న మంత్రి నారాయణ. వారికి ఇళ్ల స్థలాలను అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో ఆదివారం 126 మంది నిర్వాసితులైన లబ్ధిదారులకు రెండు సెంట్లు (సుమారు12 అంకణాలు) స్థలాన్ని కేటాయిస్తూ అందుకు సంబంధించిన పట్టా కాగితాలను ఆదివారం పంపిణీ. ఈ సందర్భంగా మంత్రి నారాయణకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ నిన్నటి రోజున 54 డివిజన్లో పింఛన్లు పంపిణీ సందర్భంగా స్థానికంగా ఉన్న మండల ప్రజా పరిషత్ పాఠశాలను సందర్శించడం జరిగిందన్నారు పాఠశాలలో185 మంది నిరుపేద కుటుంబాలకు చెందిన ఉన్నారని వారి బాగోగులు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ముందుగా వారి పాఠశాలకు ప్రహరీ గోడ లేదని అలాగే ఆట స్థలం ఉన్న పిల్లలు ఆడుకునే వస్తువులు లేకపోవడానికి గమనించామన్నారు. వెంటనే అధికారులను సంప్రదించి ప్లే ఎక్విప్మెంట్ ఏర్పాటుకు నేడు శంకుస్థాపన చేశామని తెలిపారు అలాగే ప్రహరీ గోడ నిర్మాణానికి త్వరలో టెండర్లు పిలిచి ఆ పనులు కూడా పూర్తి చేస్తామన్నారు పాఠశాలలో చిన్నచిన్న మరమ్మత్తులు చేయించేందుకు అధికారాలతో మాట్లాడటం జరిగిందన్నారు. గత ప్రభుత్వం పిల్లల బాగోగులు పట్టించుకోకపోగా పాఠశాలల్లో వారికి కనీస సదుపాయాలు ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. గత ఏడాది ఎన్నికలకు ముందు వైసిపి ప్రభుత్వం అప్పట్లో అనేకమందికి పట్టా కాయితాలు ఇచ్చిందని, అయితే ఆయా స్థలాలు వారికి మంజూరు కాలేదని కొన్ని కోర్టు కేసుల్లో ఉన్నాయని మంత్రి





వివరించారు. ఇచ్చిన పట్టా కాయితాలు పరిశీలించామని అవి పట్టా కాగితాలు కాదని తేలిందన్నారు. వైసిపి ప్రభుత్వం పట్టా కాయితాల పేరుతో ప్రజలను నమ్మించి మోసం చేసిందని మంత్రి నారాయణ మండిపడ్డారు. నేడు రైల్వే బ్రిడ్జి నిర్మాణం కోసం వెంకటేశ్వర బ్రిడ్జి సమీపంలో గత ఏడాది ఇళ్లను తొలగించడం జరిగిందన్నారు. ఆయా నిర్వాసితులు స్థానిక నాయకులు తనతో చెప్పారన్నారు. నిర్వాసితులకు న్యాయం చేయాలని రెవెన్యూ శాఖ మంత్రి తో మాట్లాడి రెండు సెంట్లు స్థలాన్ని మంజూరు చేయించడం జరిగిందన్నారు. తాను ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నానని, న్యాయంగా చేయగలిగినవన్నీ కచ్చితంగా చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్థానికులకు హామీ ఇచ్చారు. గత వైసిపి ప్రభుత్వం 10 లక్షల కోట్లు అప్పు చేసిందని అప్పులు తీర్చాల్సిన బాధ్యత మనదేనన్నారు. వాటిని ఎగ్గొట్టాలని చూస్తే ఆంధ్రప్రదేశ్ మరో శ్రీలంక మారుతుందని మంత్రి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నదని, పేదలకు సామాజిక పింఛన్లు, సంక్షేమ పథకాలు, రైతులకు ఎన్టీఆర్ భరోసా 20వేలు, మహిళలకు సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇప్పటికే అమలు చేస్తున్నామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం లోగా తల్లికి వందనం కింద ప్రతి అర్హులైన ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు ఇచ్చి తీరుతామని మంత్రి స్పష్టం చేశారు. 2014 19 లో ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఇవ్వాలన్న సంకల్పంతో ఏడు లక్షల టిడ్కో ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరిగిందని అయితే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మా మీద కక్షతో వాటిని లబ్ధిదారులకు ఇవ్వకుండా నిర్వీర్యం చేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అపార అనుభవంతో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నారని మరికొద్ది రోజులు ప్రజలు సహకరిస్తే మిగిలిన హామీలన్నీ తప్పక నెరవేరుస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ అడిషనల్ కమిషనర్ నందన్, ఆర్డీఓ వంశీకృష్ణ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, కత్తెర శ్రీనివాసులు కప్పిర రేవతి, స్థానిక కార్పొరేటర్లు ఇతర ముఖ్య నాయకులు అధికారులు పాల్గొన్నారు.

**రంగనాథుని బ్రహ్మోత్సవాల**

# గోడ పత్రిక ఆవిష్కరణ

**కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నారాయణ**

నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరు పెన్నా నది తీరం, రంగనాయకులపేటలో వెలసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానంలో ఈనెల 9 వ తేదీ నుండి 20 వరకు జరిగే స్వామి వారి బ్రహ్మోత్సవములు సందర్భముగా ఆదివారం కరపత్రికలు గోడ పత్రికను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆవిష్కరించారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, వెంకయ్య, పొంగూరు సుబ్బారెడ్డి పాల్గొన్నారు



# పనుల్లో నాణ్యతపై రాజీ పడొద్దు

## మంత్రి డాక్టర్ డోలా ఆదేశం

ఒంగోలు, (చైతన్యరథం): టంగుటూరు పంచాయతీ పరిధిలోని స్థానిక 8వ వార్డులో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ సిమెంట్ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల నాణ్యతలో రాజీ పడకుండా పూర్తి చేయాలనీ, డ్రైనేజీ



జాయింట్ల వద్ద అనుసరించాల్సిన పలు సూచనలు మంత్రి డాక్టర్ స్వామి సూచించారు. గ్రామాల్లో పచ్చదనం,పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని,పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రజల సామాజిక బాధ్యత అని అన్నారు. చెత్తపై పన్ను వేసిన వైసీపీని ప్రజలు చెత్తలో కలిపారన్నారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం మొట్టమొదటిసారి టంగుటూరులో ప్రయోగాత్మకంగా 8 వ వార్డు లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తున్నామని తరువాత గ్రామం మొత్తం ఇదే విధంగా నిర్మాణం చేయనున్నట్లు దానికి సంబందించిన ప్రక్రియ ఇప్పటికే మొదలు పెట్టినట్లు అవసరమైన సహకారం ఇవ్వాలని చంద్రశేఖర్, జయంత్ బాబు మంత్రికి వివరించారు. దీంతో అన్నిటికీ సహకరిస్తామని పరిశీలించి చేసుకోవాలని మంత్రి సూచించారు. వారితో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కామని విజయకుమార్, టీడీపీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, పంచాయతీ పాలక వర్గసభ్యులు కామని వెంకట్రావు, దామచర్ల శ్రీధర్, కసుకుర్తి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా దర్బార్ అర్జీలను నిర్లక్ష్యం చేయొద్దు

## అధికారులకు మంత్రి మండిపల్లి ఆదేశం

చిన్నమండెం, (చైతన్యరథ,): వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజాదర్బార్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం చిన్నమండెం మండలం బోరెడ్డిగారి పల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి వివిధ సమస్యలపై ప్రజా దర్బార్ కార్యక్రమానికి వస్తుంటారని అధికారులు బాధితుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రజా దర్బార్ అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా అన్నమయ్య జిల్లాలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రాయచోటి నియోజకవర్గంలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధ్యతల సమస్యలను స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# 9న 105 శంకుస్థాపనలతో చరిత్ర సృష్టిద్దాం

## ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి పిలుపు

నెల్లూరు, రూరల్, (చైతన్యరథం): నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ అర్బన్ డివిజన్ల నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఒకేరోజు 105 శంకుస్థాపనలు అరుదైన సంఘటన అన్నారు. స్థానిక ప్రజలే శంకుస్థాపకుల కావడం అంతకన్నా గొప్ప విషయమన్నారు. ఉదయం 6:30 కే తొలి శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుందన్నారు. తాను 51 చోట్ల స్వయంగా పాల్గొంటానన్నారు. 54 చోట్ల కూటమి పార్టీ నేతలతో కలసి తన సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొంటారన్నారు. కేవలం 60 రోజుల్లో ఈ పనులను పూర్తిచేసి, ప్రజలచేతే ఘనంగా ప్రారంభోత్సవాలు చేయిస్తామన్నారు. రాష్ట్రానికే ఆదర్శంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని నిలుపుదామని పిలుపునిచ్చారు. ఎక్కడా హంగు, ఆర్భాటాలు వదన్నారు. కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. చరిత్ర సృష్టించే కార్యక్రమాన్ని మనం చేస్తున్నామని గుర్తు చేశారు. కార్యకర్తల కష్టం, కన్నీళ్లు తనకు తెలుసన్నారు. కార్యకర్తల ప్రయోజనాలే తనకు ముఖ్యమన్నారు. వారికోసం ఎందాకైనా వస్తానన్నారు. ప్రజలకు పనికివచ్చే పనులు చేయాలన్నారు. రాజకీయ వేధింపులు వద్దన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతి వారధి హంతకులను కఠినంగా శిక్షించాలి

## మంత్రి మండిపల్లి ఆదేశం

సంబేపల్లి, (చైతన్యరథం): తిరుపతి వారధిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. సంబేపల్లి మండలం, మద్దినేని వడ్డిపల్లి గ్రామంలో తిరుపతి వారధి అనే వ్యక్తిని ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు బండరాలతో కొట్టి చంపినట్లు తెలుస్తోంది. దీంతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి వారధిని గుర్తు తెలియని వ్యక్తులు బండరాలతో కొట్టి చంపడం చాలా బాధాకరమని ఇలాంటి సంఘటనలు జిల్లాలో తిరిగి పునరావృతం కాకుండా పోలీస్ అధికారులు గట్టి చర్యలు చేపట్టాలన్నారు. తిరుపతి వారిది మృతికి గల కారణాలను వెంటనే గుర్తించి బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ అధికారులు జిల్లాలో హత్యలు, గొడవలు వంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# రైతులను మోసం చేస్తే ఊరుకోను

## ధాన్యం కొనుగోలుదార్లకు ఎమ్మెల్యే పాశిం హెచ్చరిక

గూడూరు, (చైతన్యరథం): రైతుల దగ్గర దళారులు, మిల్లర్ల యజమానులు ధాన్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను మోసం చేస్తే కటినంగా చర్యలు తీసుకుంటామని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ హెచ్చరించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రబీ సీజన్‌లో రైతులు ఎంతో పెట్టుబడులు పెట్టి వరి ధాన్యం పండిస్తారన్నారు. సుమారుగా ఎకరాకు 35 వేల రుపాయులు పెట్టుబడులు అవుతున్నాయన్నారు. ధాన్యం పండించిన రైతుకు గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పిస్తుంటే , మధ్యలో దళారులు , మిల్లర్ల యజమానులు రైతులకు తక్కువ ధరకు కొనుగోలు చేసి మోసం చేస్తున్నారన్నారు.



ప్రభుత్వం రైతులకు పుట్టికి 19750/- రుపాయులు అందిస్తుంటే దళారులు , మిల్లర్ల యజమానులు పుట్టికి రూ. 17 వేలు మాత్రమేనని అని రైతులను మోసం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధరకు మాత్రమే రైతుల దగ్గర దళారులు , మిల్లర్ల యజమానులు కొనుగోలు చేయాలన్నారు. అలా కాకుండా రైతులను మోసం చేస్తే మాత్రం దళారులపైన, మిల్లుల యజమానులపై కటిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

# అభివృద్ధికి కూటమి బాటలు

## సీఎం చంద్రబాబు చొరవతో సంక్షేమానికి పెద్దపీట సూళ్ళూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

దొరవారిసత్రం, (చైతన్యరథం): అర్హులైన ప్రతివారికి 25 లక్షలు ఆరోగ్య బీమా సౌకర్యం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేశారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ వెల్లడించారు. ఆమె ఆదివారం దొరవారి సత్రం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో 50 లక్షల రూపాయల 15 ఫైనాన్స్ నిధుల భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధి దిశగా బాటలు వేస్తోందని,పేదవారికి ఉచిత విద్య, వైద్య సదుపాయాలు అందేలా కృషి చేస్తామన్నారు. నిరుపేదలకు అవసరమైన పలు రకాల పరీక్షలు నిర్వహించేందుకు ఇక్కడ ఏర్పాటు చేస్తున్న భవనంలో రక్త పరీక్షలతో పాటు, పలు రకాల వ్యాక్సిన్లు నిల్వచేయడానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి కూడా చర్యలు చేపడతామన్నారు. అందుబాటులో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు సూళ్లూరుపేటలోని డయాలసిస్ సేవలు అందించేందుకు డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. ఈ కేంద్రం త్వరలో ఏర్పాటుచేసి ప్రారంభించుకునేందుకు ఆరోగ్యశాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ సానుకూలంగా కూడా స్పందించారని వెల్లడించారు. సూళ్లూరుపేట, నాయుడుపేట సామాజిక వైద్యశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగుల రద్దీ ని బట్టి పడకల సంఖ్యను కూడా పెంచేందుకు చర్యలు చేపడతామన్నారు. సూపర్ సెక్స్ పథకాలు దశలవారీగా అమలు అవుతాయన్నారు. మాజీ ఎంపీ నెలల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అందుబాటులో మంచి ల్యాబ్ సదుపాయం ఏర్పాటు కానుండడంతో గ్రామీణ నిరుపేద రోగులు వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఇక్కడే చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ వేమసాని శ్రీనివాస్ నాయుడు. సూళ్లూరుపేట శివాలయం చైర్మన్ శ్రీ హరి రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గోపాల్ రెడ్డి,బిజెపి తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ దయాకర్ రెడ్డి,పెళ్లకూరు మండల పార్టీ కన్వీనర్ సంచి కృష్ణయ్య, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ చంద్రకళ, మైనారిటీ సెల్ నాయకుడు షబ్బీర్, మాజీ ఎంపీటీసీ ఉదయ్ కుమార్, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, తెలుగుదేశం లీడర్ ఆదిముని, మాజీ మండల అధ్యక్షుడు రత్నయ్య,యన్ శేఖర్, పీఆర్ డీఈ రమణ తదితరులు పాల్గొన్నారు.



జోన్-5
(నంద్యాల, కర్నూలు, హిందూపురం, అనంతపురం, కడప)
చైతన్యరథం

# జగన్ రెడ్డి పార్టీకి ఝలక్

## 200 వైసీపీ కుటుంబాలు మంత్రి సవిత సమక్షంలో టీడీపీ లోకి చేరిక

### త్వరలో మరిన్ని వలసలు.. దమ్ముంటే ఆపుకోండి వైసీపీ నాయకులకు మంత్రి సవాల్

పెనుకొండ, (చైతన్యరథం): శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మేజర్ పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు సర్పంచ్ సరోజ, నాగేనాయక్ వైసీపీ పార్టీ వీడి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళిశాఖ మంత్రి సవిత సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. సర్పంచ్‌తో పాటు మరో 200 కుటుంబాలు పార్టీలోకి చేరడానికి వచ్చారు. మంత్రి సవిత వారందరికీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గోరంట్ల మండలం మలసముద్రం పంచాయతీలో 12 కుటుంబాలు వైసీపీ నుండి డి భాస్కర్ రెడ్డి. గోపాల్ రెడ్డి. ఎల్ భాస్కర్ రెడ్డి. గురుప్రసాద్ రెడ్డి .ప్రకాశ్ రెడ్డి. శంకర్ రెడ్డి.మధుసూదన్ రెడ్డి, సి రామకృష్ణ.హెచ్ నారాయణ. ఉతప్ప తదితరులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరడానికి సిద్ధమయ్యారు. వారందరికీ మంత్రి సవితకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన సర్పంచ్ సరోజ, నాగేనాయక్ మాట్లాడుతూ గతంలో అనివార్య కారణాలవల్ల వైసిపి పార్టీలో చేరామని తిరిగి సొంత గూటికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలు సుభిక్షంగా ఉన్నాయని గ్రామాలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే , సాధ్యమని అందుకే మంత్రి సవిత సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీకి రావాల్సిన నిధులను పక్క దోవ పట్టాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలోనే గోరంట్ల మండలానికి కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ సొంతగూటికి రావడం శుభపరిణామమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం ఆకర్షితులై పార్టీలో వలసులు వెల్లువెత్తుతున్నాయన్నారు. త్వరలో నియోజకవర్గం నుండి భారీ చేరికలు ఉంటాయని చేతనైతే వైసీపీ పార్టీ నాయకులు ఆపుకోవాలని మంత్రి సవాలు విసిరారు. ప్రతిపక్ష హోదా ఇచ్చేది ప్రధానమంత్రో, ముఖ్యమంత్రో కాదు ప్రజలని తెలియని జగన్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని సవిత ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.





# పరిమళించిన మానవత్వం

### మంత్రి సవితపై ప్రశంసల జల్లు



పెనుకొండ, (చైతన్యరథం): రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మరోసారి మానవత్వం చాటుకున్నారు. తీవ్రంగా గాయపడి బాధతో విలవిలాడుతూ, రోడ్డుపై నిస్సహాయంగా పడివున్న వ్యక్తిని గుర్తించి తన ఎస్కార్ట్ వాహనంలో ఆసుపత్రికి తరలించారు. అక్కడితో తన పని అయిపోయిందని భావించకుండా, బాధ్యయుతమైన నాయకురాలిగా స్పందిస్తూ, ఆసుపత్రి వైద్యులకు ఫోన్ చేశారు. గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యమందించాలని ఆదేశించారు. మంత్రి సవిత స్పందించిన తీరును చూసి స్థానికులు ప్రశంసలు కురిపించారు. ఈ సంఘటన పెనుకొండ పట్టణంలో శనివారం చోటుచేసుకుంది. పట్టణంలో ఓ పెళ్లి వేడుకకు హాజరైన మంత్రి సవిత తన నివాసానికి పయనమయ్యారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌కు రాగానే, రోడ్డుపై యాక్సిండ్ గురైన వ్యక్తి నిస్సహాయంగా పడిఉండడాన్ని మంత్రి గమనించారు. తక్షణమే తన కాన్వాయ్‌ను ఆపి, క్షతగాత్రుడిని పరిశీలించారు. తీవ్ర గాయం కావడంతో విలవిలలాడుతున్న బాధితుడిని తన ఎస్కార్ట్ వాహనంలో ఎక్కించి, స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులకు ఫోన్ చేసి, క్షతగాత్రుడికి మెరుగైన వైద్యమందించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు తనకు బాధితుడి ఆరోగ్య పరిస్థితి గురించి తెలపాలని స్పష్టం చేశారు. మంత్రి సవిత మానవతా దృక్పథంతో స్పందించిన తీరును చూసి పెనుకొండ వాసులు అభినందించారు. గతంలోనూ పలు ప్రమాద సంఘటనలో మంత్రి స్పందించిన తీరును గుర్తు చేసుకుంటూ, ప్రశంసలు కురిపించారు.

# పేదలకు ఆసరాగా సీఎంఆర్ఎఫ్ సాయం: ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురము, (చైతన్యరథం): అనారోగ్యం బారిన పడి ప్రైవేట్ ఆసుపత్రిలలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి 9 నెలల్లో 50 మందికి 69 లక్షలకు పైగా సీఎంఆర్ఎఫ్ నిధులు ఇచ్చామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అర్బన్ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో 9వ విడత కింద ఇద్దరు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. లక్ష్మీ నగర్ కు చెందిన హనుమక్కకు 36 వేల రూపాయలు, నాలుగవ రోడ్డుకు చెందిన రఫీద్దీన్ కి 2లక్షల 17వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే దగ్గుపాటి అందజేశారు. చెక్కులు అందుకున్న బాధితులు ఎమ్మెల్యే దగ్గుపాటికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు అర్బన్ నియోజకవర్గ పరిధిలో 50 మందికి 9 విడతల్లో 69 లక్షల 16వేల 183రూపాయలు సాయం చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అడిగిన వెంటనే నియోజకవర్గంలో బాధితులకు సాయం అందిస్తున్నారన్నారు. అర్బన్ నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, టిడిపి నగర ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకర్ నాయుడు, బెస్ట్ సాధికార కమిటీ రాష్ట్ర నాయకుడు చేపల హరి, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైపుధిన్ తదితరులు పాల్గొన్నారు.




# సమస్యలన్నీ పరిష్కరిస్తా

## పరిటాల శ్రీరామ్ హామీ

### విద్యుత్తు, రహదారుల సమస్యలపై దృష్టి
### ఎస్ బ్రాహ్మణపల్లి గ్రామస్థుల విజ్ఞప్తిపై స్పందన

ధర్మవరం, (చైతన్యరథం): నియోజకవర్గం, ముదిగుబ్బ మండలంలోని ఎస్.బ్రాహ్మణపల్లి గ్రామంలో నెలకొన్న విద్యుత్తు, రహదారుల సమస్యలు పరిష్కరించాలని ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్‌కి గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన మదనపల్లి నుండి ధర్మవరం వెళ్తూ గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో పాడైపోయిన విద్యుత్ పోల్స్, విద్యుత్ లైన్లు మార్చాలని, లో వోల్టేజి సమస్య పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా వీదులలో మరికొన్ని అదనపు విద్యుత్ పోల్సు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. నీటి సమస్యను సైతం పరిష్కరించాలని, గాండ్లవారిపల్లి నుంచి ఎస్ బ్రాహ్మణపల్లికి, వలిమిచెర్లోపల్లి నుంచి ఎస్ బ్రాహ్మణపల్లికి లింక్ రోడ్ సౌకర్యం కల్పించాలని వినతులు ఇచ్చారు. గ్రామస్తుల విజ్ఞప్తులను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని పరిటాల శ్రీరామ్ హామీ ఇచ్చారు.



## ఎంపీ సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ కుటుంబాలు

పెనుగొండ, (చైతన్యరథం): గోరంట్ల మండలం మలసముద్రం పంచాయతీకి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు భాస్కర్ రెడ్డి, ఆయన అనుచరులు మొత్తం 12 కుటుంబాలను స్థానిక సర్పంచ్, మండల ప్రధాన కార్యదర్శి, సువర్ణ అశ్వత్ రెడ్డి ఆధ్వర్యంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు.



## చెన్నకేశవుని సేవలో ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, ( చైతన్యరథం): రాప్తాడు నియోజకవర్గం, కనగానపల్లి మండలం, దాదులూరు గ్రామంలో, సోమవారం నుంచి రెండు రోజులపాటు జరగనున్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి, శ్రీ బంగారు లింగమయ్య స్వామి , శ్రీ పోతలయ్య స్వామి వార్ల ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక నాయకులతో కలిసి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి, శ్రీ బంగారు లింగమయ్య స్వామి, శ్రీ పోతలయ్య స్వామి వార్లను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత దర్శించుకున్నారు.



# రక్తదానానికి కదలి రండి : రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి పిలుపు

కడప, (చైతన్యరథం): హాండ్స్ 4 యు స్వచ్ఛంద సేవా సంస్థ రూపొందించిన నేను ఒక రక్తదాతను మరి మీరు అనే ఒక పోస్టర్ను తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో రక్త కొరత ఏర్పడుతుందని, కడప జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలన్నారు. మీ మిత్రులతో కలిసి కూడా రక్తదానం చేపించాలని యువత రక్తదానం చేయడానికి కదిలి రావాలని పిలుపునిచ్చారు. సంస్థ వ్యవస్థాపకులు సుబ్బారావు కొన్ని ఏళ్లుగా రక్తదానం పట్ల ఒక ఉద్యమంలా చేస్తున్నారన్నారు. వారికి కూడా అందరి తరపున అభినందనలు తెలిపారు కార్యక్రమంలో పాలకొండల దేవస్థానం చైర్మన్ రెడ్డయ్య యాదవ్ 40 వ డివిజన్ ఇంచార్జ్ కర్నాటి ఓబుల్ రెడ్డి గారు 47 వ డివిజన్ నాయకులు జయదేవ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పోలిరెడ్డి యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## బాలకృష్ణ అభిమాని మృతికి రెడ్డప్ప గారి దంపతుల సంతాపం

కడప, (చైతన్యరథం): బాలకృష్ణ అభిమాన సంఘం కడప జిల్లా అధ్యక్షుడు మాజీ ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మిత్రుడు పోతుగంటి తీరయ్య హైదరాబాదులోని స్టార్ హాస్పిటల్‌లో అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకొని పార్థివ దేహాన్ని ప్రభుత్వ విప్ కడప ఎంఎల్ఏ ఆర్ మాధవి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు జిల్లా అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డితో కలిసి సందర్శించి నివాళులు అర్పించారు.





## ఉత్తరాఖండ్ ఘటనలో మరో రెండు మృతదేహాల వెలికతీత

చమోలి: ఉత్తరాఖండ్‌లోని చమోలి జిల్లా మనా గ్రామంలో మంచు చరియలు విరిగిపడి అందులో చిక్కుకున్న కార్మికుల వెలికితీత ఆపరేషన్ ఆదివారం మూడో రోజుకు చేరుకుంది. తాజాగా మరో రెండు మృతదేహాలను ఆర్మీ వెలికితీసింది. దీంతో ఈ ఘటనలో మృతుల సంఖ్య ఆరుకు చేరింది. మంచు చరియల కింద చిక్కుకుని గల్లంతయిన మరో ఇద్దరి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. గత శుక్రవారం ఉదయం మంచు తొలగించే పనుల్లో బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బీఆర్‌ఓ) కార్మికులు ఉండగా మంచు చరియలు విరిగిపడి 54 మంది అందులో కూరుకుపోయారు. వెంటనే ఆర్మీ, సహాయక బృందాలు రంగంలోకి దిగి 50 మందిని కాపాడారు. వారిని ఎయిర్‌లిఫ్ట్‌తో సివిల్ ఆసుపత్రులకు, జోషి మఠ్ ఆర్మీ ఆసుపత్రికి తరలించారు. తీవ్రమైన గాయాలతో నలుగురు కార్మికులు చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆదివారం మరో రెండు మృతదేహాలను మంచు పెళ్లల కింద నుంచి వెలికితీశారు. రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొనేందుకు జోషిమఠ్ నుంచి మరో ఎస్‌డీఆర్‌ఎఫ్ టీమ్ ఘటనా స్థలికి చేరుకుంది. థర్మల్ ఇంజన్ కెమెరా సాయంతో మంచులో చిక్కుకున్న వారి కోసం గాలిస్తున్నారు.

గాలింపు చర్యలను ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్వయంగా సమీక్షిస్తున్నారు. ఆదివారంనాడు డెహ్రాడూన్‌లోని ఐటీ పార్క్ వద్దనున్న డిజాస్టర్ కంట్రోల్ రూమ్‌కు సీఎం వెళ్లి సహాయక కార్యక్రమాలను పర్యవేక్షించారు. గాలింపు చర్యలకు సహకరించేందుకు స్నైపర్ డాగ్స్‌ను కూడా రంగంలోకి దింపారు. లెఫ్టినెంట్ జనరల్ అనింద్య సేన్‌గుప్తా, మరో లెఫ్టినెంట్ జనరల్ డీజీ మిశ్రా ఘటనా స్థలికి చేరుకుని సహాయక కార్యక్రమాలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఆర్మీకి చెందిన 3, ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన 2, మరో సివిల్ హెలికాప్టర్ సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి.

### చర్చి ఉత్సవాల ఏర్పాట్లలో విషాదం

## విద్యుదాఘాతంతో నలుగురి మృతి



కన్యాకుమారి: తమిళనాడులో ఘోర విషాదం చోటు చేసుకుంది. చర్చి ఉత్సవాల కోసం ఏర్పాట్లు చేస్తూ విద్యాదాఘాతంతో నలుగురు యువకులు మృతిచెందారు. తమిళనాడు రాష్ట్రం కన్యాకుమారి జిల్లా ఎనాయం పుతేంతురైలోని సెయింట్ ఆంథోనీ చర్చి పండగను ప్రతి ఏటా భక్తులు ఘనంగా నిర్వహిస్తుంటారు. ఇదే క్రమంలో ఈ ఏడాది కూడా కార్యక్రమాన్ని భారీగా నిర్వహించాలని పాస్టర్లు భావించారు. ఈ మేరకు ఏర్పాట్లన్నీ చకాచకా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ పనుల్లో జీసస్ ఫాలోవర్లు, స్థానిక యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. పండగ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన రథంపై ఏసుక్రీస్తును ఊరేగిస్తుంటారు. దీంతో కొంతమంది యువకులు ఆదివారం ఉదయం రథానికి సుందరీకరణ పనులు చేసేందుకు సిద్ధమయ్యారు. పనుల కోసం ఇనుప నిచ్చెనను తీసుకెళ్తుండగా హైవోల్టేజీ వైర్లకు అది తగిలింది. దీంతో నలుగురు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు. గిలగిలా కొట్టుకుంటూ కాలిపోతూ ప్రాణాలు విడిచారు. కాలిపోతున్న యువకులను చూస్తూ నిస్సహాయ స్థితిలో స్థానికులు కన్నీటిపర్యంతం అయ్యారు. మృతులను మైఖేల్ పింటో, మరియా విజయన్, బి.శోభన్, ఆంటోనీగా పోలీసులు గుర్తించారు. వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. విద్యుదాఘాతానికి సంబంధించిన వీడియోలను కొంతమంది తమ సెల్ ఫోన్లలో రికార్డు చేశారు. కాగా, ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో ఇప్పుడు వైరల్‌గా మారాయి.

# మహారాష్ట్రలో శాంతి, భద్రతలు క్షీణించాయి

*- కేంద్రమంత్రి రక్షా ఖడ్సే విమర్శ*

*- తన కుమార్తెకు పోకిరీల వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేశానని వెల్లడి*



ముంబయి: మహారాష్ట్రలో శాంతభద్రతల పై కేంద్ర యువజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి రక్షా ఖడ్సే ఆందోళన వ్యక్తం చేశారు. జల్‌గావ్ జిల్లా ముక్తాయ్ నగర్లో ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న తన కుమార్తెను కొందరు యువకులు వేధించారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి తాజాగా పోలీసులకు పిర్యాదు చేసినట్లు వెల్లడించారు. మహాశివరాత్రి సందర్భంగా మా ప్రాంతంలో ఏటా సంత్ ముక్తాయ్ యాత్ర నిర్వహిస్తారు. ఇటీవల నిర్వహించిన స్నేహితులతో కలిసి ఆ యాత్రకు వెళ్తానని నా కుమార్తె కోరడంతో సెక్యూరిటీ సాయంతో అక్కడకు పంపించాను. ఆ సమయం లో కొందరు యువకులు వారిని వెంబడించి వేధించారు. అడ్డుకున్న భద్రతా సిబ్బందిపైనా దురుసుగా ప్రవర్తించారు. గుజరాత్ పర్యటన నుంచి నేను ఇంటికి రాగానే మా అమ్మాయి ఈ విషయం చెప్పింది. ఓ ఎంపీ లేదా కేంద్ర మంత్రి కుమార్తెకే ఇటువంటి దుస్థితి ఎదురైతే సాధారణ మహిళలు పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశానని కేంద్ర మంత్రి ఖడ్సే మీడియాకు వెల్లడించారు.

ఇదే అంశంపై రక్షా ఖడ్సే మామ, మాజీ మంత్రి ఏక్నాథ్ ఖడ్సే మాట్లాడుతూ.. ఈ యువకులపై గతంలోనూ పోలీసులకు ఫిర్యాదులు వచ్చాయి. వారు కరుడుగట్టిన నేరస్థులు. మహారాష్ట్రలో మహిళలపై నేరాలు పెరుగుతున్నాయి. పోలీసులకు నేరస్థులు భయపడటం లేదు. బాధిత అమ్మాయిలు ఫిర్యాదు చేయడానికి ముందుకు రావడం లేదు. వారి తల్లిదండ్రులు కూడా తమ కుమార్తెల పేర్లు బయటకు రావద్దని భావిస్తున్నారు. మాకు ప్రత్యామ్నాయం లేకనే పిర్యాదు చేశాం అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వెళితే రెండు గంటలు మమ్మల్ని కూర్చోబెట్టారు. అమ్మాయిల విషయం కావడంతో పునరాలోచించుకోవాలని పోలీసులు మాకు చెప్పారు. యువకులు పోలీసులపైనా దాడి చేసిన సందర్భాలున్నాయి. వాళ్లు ఎంతగా తెగిస్తారో వీటిని బట్టి ఊహించుకోవచ్చు. వీళ్లకు రాజకీయ నాయకుల అండ ఉంది. ఇదే విషయంలో డీఎస్పీ, ఐజీతోనూ మాట్లాడానని ఖడ్సే ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ఘటనపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. నిందితులు ఓ రాజకీయ పార్టీకి చెందినవాళ్లని, అందులో కొందర్ని పోలీసులు అరెస్టు చేశారని చెప్పారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తాజా పరిణామంపై కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు హర్షవర్ధన్ సప్కాల్ మాట్లాడుతూ.. మహాయుతి ప్రభుత్వంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని మండిపడ్డారు.

## ఇళయరాజా ఇంటికి సీఎం స్టాలిన్



చెన్నై: ప్రఖ్యాత సంగీత దర్శకుడు ఇళయరాజా నివాసానికి ఆదివారం తమిళనాడు సీఎం స్టాలిన్ వెళ్లారు. ఈ నెల 8న లండన్‌లో భారీస్థాయిలో ఆర్కెస్ట్రా ప్రదర్శన నిర్వహించనున్న వేళ ఇళయరాజాను స్టాలిన్ స్వయంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఇళయరాజాను శాలువాతో సన్మానించి కాసేపు ముచ్చటించారు. సంబంధిత వీడియోను సీఎం స్టాలిన్ తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశారు. ఇళయ రాజాను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తమిళ ప్రజల సంగీత శ్వాస అని సీఎం కొనియాడారు. ఆసియాలోనే ఇంతకుముందు ఎవరూ చేపట్టని రీతిలో సింఫనీ కార్యక్రమం ఏర్పాటుకు ధైర్యంగా ముందుకొచ్చిన ఇళయరాజాను అభినందించారు. ఈ సందర్భంగా తన చేతితో రాసిన మ్యూజిక్ నోట్స్ ని సీఎంకు ఇళయరాజా చూపించారు.

కాగా ముఖ్యమంత్రి స్టాలిన్ స్వయంగా తన ఇంటికి వచ్చి పలకరించడంపై ఇళయరాజా సంతోషం వ్యక్తం చేశారు. అంతటి బిజీ షెడ్యూల్లోనూ కొంత సమయం వెచ్చించి తనను కలవడం.. సంగీతం పట్ల ఆయనకు ఉన్న మక్కువ, అభిమానం తనను ఆనందపరిచాయన్నారు. సీఎం పోస్టును రీ ట్వీట్ చేస్తూ ఆయనకు ఇళయరాజా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

మరోవైపు, జాతీయ విద్యావిధానం (ఎన్‌ఈపీ)లో భాగంగా త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు-కేంద్ర ప్రభుత్వాల మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. హిందీ భాషను బలవంతంగా రుద్దుతున్నారని ఆరోపిస్తూ అమెరికాలో తమిళులు చేపట్టిన నిరసనలకు సంబంధించిన వీడియో క్లిప్‌ను కూడా సీఎం స్టాలిన్ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. తమిళం వర్ధిల్లాలి అని పేర్కొన్నారు. అలాగే, మార్చి 1న తన పుట్టిన రోజు సందర్భంగా అభినందనలు తెలిపిన నేతలు, డీఎంకే పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు చెప్పారు. తమిళనాడును నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు, తమిళభాష పరిరక్షణ కోసం తన కృషిని కొనసాగిస్తానని సీఎం పేర్కొన్నారు.

## శశిథరూర్ పార్టీ మార్పు వార్తలకు రాహుల్ సోషల్ మీడియా పోస్ట్‌తో చెక్



న్యూఢిల్లీ: కేరళకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఎంపీ శశిథరూర్ ఆ పార్టీని వీడే అవకాశం ఉన్నట్లు కొద్దిరోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశం సందర్భంగా కేరళలోని పార్టీ నాయకులంతా కలిసి నిలుచున్న ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. 'వారంతా అంతే ఐక్యంగా ఉన్నారు. తమ ముందున్న లక్ష్యాల వెలుగులో వారంతా ఒక్కటిగా కనిపిస్తున్నారు' అంటూ టీమ్ కేరళ అనే హ్యాష్ట్యాగ్ రాసుకొచ్చారు. అయితే ఆ నాయకుల్లో పార్టీ సీనియర్ నేత శశిథరూర్ సైతం ఉండడంతో ఆయన పార్టీ మార్పు ఊహాగానాలకు రాహుల్ ఫుల్‌స్టాప్ పెట్టినట్లు అయ్యింది. ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో ఉన్న సమయంలో ఆయన వ్యవహరించిన తీరును థరూర్ ప్రశంసించడం, కేరళలో వామపక్ష కూటమి సర్కారు విదానాలను మెచ్చుకుంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు, కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, బ్రిటన్ సెక్రటరీ ఆఫ్ ట్రేడ్ జోనాథన్ రేనాల్డ్స్ తో కలిసి ఉన్న ఫొటోను ఆయన షేర్ చేయడం, కాంగ్రెస్ పార్టీకి తన అవసరం లేదనుకుంటే. తన ముందు చాలా ప్రత్యామ్నాయాలు ఉన్నాయని పార్టీకి సందేశం పంపడం వంటి చర్యల నేపథ్యంలో థరూర్.. కాంగ్రెస్ను వీడి బీజేపీలో చేరనున్నారనే ఊహాగానాలు వెలువడ్డాయి. కాగా ఈ వార్తలను థరూర్ కొట్టిపడేశారు. అనంతరం కాంగ్రెస్ అగ్రనేతలను వారం రోజుల క్రితం పలుమార్లు శశిథరూర్ కలిసి చర్చలు జరిపారు. ఈ క్రమంలో రాహుల్ పోస్ట్ ప్రాధాన్యం సంతరించుకుంది. 2026లో జరగనున్న కేరళ అసెంబ్లీ ఎన్నికల వ్యూహంపై పార్టీ అధిష్టానం కేరళ నేతలతో ఈ సమావేశంలో చర్చించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. సమావేశంలో శశిథరూర్, రాహుల్ గాంధీ, పార్టీ అధ్య క్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ, కేరళ యూనిట్ చీఫ్ కే సుధాకరన్, కేరళ అసెంబ్లీ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ (సీఎల్పీ) నాయకుడు వీడీ సతీశన్, పార్టీ కేరళ ఇన్‌ఛార్జి దీపా దాస్ మున్షీ పాల్గొన్నారు.

# పార్టీ బాధ్యతల నుంచి మేనల్లుడు ఆకాశ్ తొలగింపు

**- బీఎస్పీ చీఫ్ మాయావతి ప్రకటన**



లక్నో: బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధ్యక్షురాలు మాయావతి తన రాజకీయ వారసుడిగా మేనల్లుడు ఆకాశ్ ఆనంద్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా తాజాగా నిర్వహించిన పార్టీ సమావేశం అనంతరం ఆకాశ్ విషయంలో ఆమె సంచలన నిర్ణయం తీసుకున్నారు. పార్టీకి చెందిన అన్ని పదవుల నుంచి అతడిని తొలగిస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు. పార్టీ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న అతడి తండ్రి ఆనంద్ కుమార్‌తో పాటు రాజ్యసభ ఎంపీ రామ్‌జీ గౌతమ్‌ను కొత్తగా జాతీయ స్థాయి సమన్వయకర్తలుగా నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

ఉత్తరప్రదేశ్ లోని బహుజన సమాజం అభివృద్ధి చెందడం రాష్ట్ర ప్రగతికి మాత్రమే కాకుండా యావత్ దేశాభివృద్ధికి అవసరమని మాయావతి ఉద్ఘాటించారు. బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ జన్మదిన వేడుకలకు సంబంధించిన ప్రణాళికలను వివరిస్తూ ఆయన సిద్ధాంతాలను పార్టీ ఎప్పటికీ నిబద్ధతతో పాటిస్తుందని అన్నారు. వాటి ప్రకారమే పార్టీలో పని చేసే తన కుటుంబసభ్యులను తాను ఎన్నడూ వ్యతిరేకించలేదని తెలిపారు. అయితే పార్టీ విధానాలకు హాని కలిగించే విధంగా వారిలో ఎవరైనా తన పేరును దుర్వినియోగం చేస్తే, వెంటనే వారిని పార్టీ నుంచి తొలగిస్తానని పేర్కొన్నారు. ఈ నియమానికి అనుగుణంగానే బీఎస్పీ సంస్థాగత బలాన్ని బలహీనపరచడానికి ప్రయత్నించిన ఆకాశ్ మామ అశోక్ సిద్ధార్థ్‌ను గతంలో పార్టీ నుంచి బహిష్కరించామని.. ఇప్పుడు ఆకాశ్ ఆనంద్‌ను కూడా పార్టీ బాధ్యతల నుంచి తప్పిస్తున్నానని స్పష్టం చేశారు. సిద్ధార్థ్ చర్యలు ఇప్పటికీ ఆకాశ్ రాజకీయ జీవితాన్ని ప్రభావితం చేస్తుండడం వల్ల తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

తన సోదరుడు ఆనంద్ కుమార్‌కు పార్టీ వ్యవహారాలను నిర్వహించగల సామర్థ్యం ఉందని.. అతడిపై తాను పెట్టుకున్న నమ్మకాన్ని ఎన్నడూ వమ్ముకానీయలేదని అన్నారు. బీఎస్పీ అధ్యక్షురాలు మాయావతి గతంలో తన రాజకీయ వారసుడిగా మేనల్లుడు ఆకాశ్ ఆనంద్‌ను ప్రకటించి.. తర్వాత ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు. ఆకాశ్ ఇంకా పరిణితి సాధించలేదని అప్పట్లో పేర్కొన్నారు. మరలా గతేడాది జూన్‌లో ఆయనను తన రాజకీయ వారసుడిగా.. పార్టీ జాతీయ సమన్వయకర్తగా ప్రకటించారు. పార్టీలో పూర్తి పరిణితితో పనిచేసేందుకు ఆకాశకు మళ్లీ అవకాశం ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# అమెరికాలో తగ్గిన అక్రమ వలసలు

## - అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడి



తాను రెండోసారి అధికారంలోకి వచ్చిన అనంతరం చేపట్టిన చర్యల వల్ల దేశంలోకి అక్రమ వలసలు గణనీయంగా తగ్గాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. అక్రమ వలసదారులను ఆయన ఆదేశాల మేరకు ప్రత్యేక విమానాల్లో వారి స్వదేశాలకు తిరిగి పంపిన విషయం తెలిసిందే. తాను విధించిన కఠినమైన ఇమిగ్రేషన్ విధానాలతో ఫిబ్రవరిలో అక్రమ వలసల సంఖ్య చరిత్రలోనే అతి తక్కువ స్థాయికి చేరాయని ట్రంప్ వెల్లడించారు. ఇంతటితో అమెరికాపై అక్రమ వలసదారుల దండయాత్ర ముగిసిందని అభివర్ణించారు.

ఫిబ్రవరిలో కేవలం 8,326 మంది అక్రమ వలసదారులు మాత్రమే దేశ సరిహద్దుల్లో పట్టుబడ్డారని ట్రంప్ పేర్కొన్నారు. జో బైడెన్ అధికారంలో ఉన్న సమయంలో ప్రతినెలా దేశంలోకి మూడు లక్షలమంది అక్రమంగా ప్రవేశించేవారని గుర్తు చేశారు. ఈ గణాంకాలకు సంబంధించి సీబీపీ విడుదల చేసిన నివేదికలను ఉటంకించారు. దాదాపు 95 శాతం వలసలు తగ్గినట్లు వెల్లడించారు. తన పాలనలో ఎవరైనా చట్టవిరుద్ధంగా దేశంలోకి ప్రవేశించాలని ప్రయత్నిస్తే పెద్ద మొత్తంలో జరిమానాలు, తక్షణ బహిష్కరణను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ట్రంప్ ప్రకటనను పలు వార్తా సంస్థలు తప్పుబట్టాయి. ఆయన చూపిన గణాంకాలు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని దుయ్యబట్టాయి. అమెరికా కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్ విడుదల చేసిన డేటాను ఫాక్స్ న్యూస్ పంచుకుంది. బైడెన్ అధికారంలో ఉన్న చివరి వారంలో దాదాపు 20,086 మంది అక్రమ వలసదారులను గుర్తించినట్లు పేర్కొంది. ట్రంప్ అధికారంలోకి వచ్చిన మొదటి వారంలో 7,287 మంది పట్టుబడ్డారని వెల్లడించింది. అయితే అధ్యక్షుడు పేర్కొన్నట్లు ఈ సంఖ్యలో గణనీయమైన తగ్గుదల అంతటా నిజం కాదని.. కేవలం 65శాతం మాత్రమే తగ్గాయని తెలియజేసింది.

రెండోసారి అమెరికా పగ్గాలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపారు. కఠిన నిర్ణయాలతో వారిని దేశం నుంచి సాగనంపే ప్రక్రియను వేగవంతం చేశారు. దీంతో అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. ఇందులో భాగంగా అక్రమంగా వలస వెళ్లిన కొందరు భారతీయుల్ని సైనిక విమానాల్లో వెనక్కి పంపించారు. భారత్ కూడా ఆ చర్యలకు మద్దతు పలికింది. అక్రమ వలసలకు తాము వ్యతిరేకమని, ఎందుకంటే అనేక రకాల వ్యవస్థీకృత నేరాలతో ముడిపడి ఉందని స్పష్టం చేసింది.

## కరెన్సీ కుదేలు..

# ఇరాన్ ఆర్థిక మంత్రిపై వేటు



ఇరాన్ కరెన్సీ నానాటికి పతనమవుతోంది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పరిస్థితి మరింత దిగజారింది. కరెన్సీ కుప్పకూలిపోవడంపై స్థానికంగా తీవ్ర ఆందోళనలు నెలకొన్నాయి. ఆర్థిక నిర్వహణలో లోపాలు ఉన్నాయంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ పరిణామాల నడుమ.. దేశ ఆర్థికశాఖ మంత్రి అబ్దొల్నాసెర్ హెమ్మతి అభిశంసనకు గురయ్యారు. ఆదివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి అనుకూలంగా 273 మంది సభ్యుల్లో 182 మంది ఓటేసినట్లు స్పీకర్ ఖాలిబఫ్ వెల్లడించారు. ఇరాన్ రాజ్యాంగం ప్రకారం.. మంత్రి తొలగింపు వెంటనే అమల్లోకి వస్తుంది.

ఇరాన్ మసూద్ పెజెష్కియాన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల వ్యవధిలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఓటింగ్ ప్రక్రియ సందర్భంగా దేశాధ్యక్షుడు పెజెష్కియాన్ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ప్రస్తుతం పశ్చిమ దేశాలతో పోరాటంలో చిక్కుకుందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థ కఠినమైన పరిస్థితులు ఎదుర్కొంటోందని ఆర్థికశాఖ మంత్రి హెమ్మతి తెలిపారు. ద్రవ్యోల్బణం 35 శాతంగా ఉందని అంగీకరించిన ఆయన.. ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అయితే, దీనికి సమయం పడుతుందని చెప్పారు.

అణ్వస్త్ర కార్యక్రమాల కారణంగా అంతర్జాతీయ ఆంక్షల నేపథ్యంలో ఇరాన్ ఆర్థిక వ్యవస్థ కొన్నేళ్లుగా పతనావస్థలో ఉంది. 2015లో అగ్రరాజ్యాలతో అణు ఒప్పందం చేసుకునే నాటికి ఒక డాలరు 32వేల రియాల్స్ ఉండేవి. కొంతకాలంగా భారీగా క్షీణిస్తూ వస్తున్న కరెన్సీ విలువ.. గతేడాది జులైలో పెజెష్కియాన్ అధికారం చేపట్టే సమయానికి 5.84 లక్షల రియాల్స్‌కు పడిపోయింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల నాటికి 7.03 లక్షలకు చేరుకుంది. ఇటీవల అది మరింత పతనమై దాదాపు 9.30లక్షల రియాల్స్‌కు పడిపోయింది.

## బ్లూ ఘోస్ట్..

# జాబిల్లిపై అడుగుపెట్టిన ప్రైవేటు ల్యాండర్

అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన ఫైర్‌ఫ్లై ఏరోస్పేస్ చరిత్ర సృష్టించింది. ఈ సంస్థ ప్రయోగించిన 'బ్లూ ఘోస్ట్' అనే వ్యోమనౌక జాబిల్లి ఉపరితలంపై విజయవంతంగా ల్యాండ్ అయ్యింది. ఫైర్‌ఫ్లైకు చెందిన మిషన్ కంట్రోల్ ఈ విషయాన్ని నిర్ధరించింది. 'చంద్రుడిపై ఉన్నాం. ల్యాండర్ స్థిరమైన స్థితిలో ఉంది' అని ప్రకటించింది. తద్వారా చందమామపై కూలిపోకుండా, పడిపోకుండా.. సరైన స్థితిలో వ్యోమనౌకను ల్యాండ్ చేసిన తొలి ప్రైవేటు సంస్థగా నిలిచింది.

ఫ్లోరిడాలోని కెనడీ అంతరిక్ష కేంద్రం నుంచి జనవరి 15న స్పేస్‌ఎక్స్ సంస్థకు చెందిన ఫాల్కన్‌-9 రాకెట్.. బ్లూ ఘోస్ట్‌తోపాటు జపాన్‌కు చెందిన మరో ల్యాండర్ 'హకుటో-ఆర్2'ను నింగిలోకి తీసుకెళ్లింది. బ్లూ ఘోస్ట్ ల్యాండర్ పొడవు రెండు మీటర్లు. ఇది జాబిల్లి కక్ష్య నుంచి ఆటోపైలట్ మోడ్‌లో కిందికి ప్రయాణిస్తూ.. ఈశాన్య అంచున ఉన్న మోన్స్ లాట్రెయిల్ సమీపంలో దిగింది. తొలి ఫొటోను పంపించింది. అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా)కు సంబంధించిన 10 ప్రయోగాలను నిర్వహించనుంది. చందమామ ధూళిని సేకరించేందుకు వాక్యూమ్ వినియోగం, చంద్రుడి ఉపరితలం కింద ఉష్ణోగ్రతలను కొలవడానికి డ్రిల్లింగ్ చేయడం, వ్యోమగాముల స్పేస్ సూట్లు, పరికరాలకు అంటుకునే హానికరమైన ధూళిని తొలగించే మరో పరికరాన్ని పరీక్షించడం తదితరాలు ఇందులో ఉన్నాయి.

టెక్సాస్‌కు చెందిన 'ఇన్ట్యూయిటివ్ మెషీన్స్' సంస్థ ప్రయోగించిన



ల్యాండర్ కూడా గురువారం జాబిల్లిపై దిగేందుకు సిద్ధంగా ఉంది. దక్షిణ ధ్రువానికి 160 కిలోమీటర్ల దూరంలో దీన్ని దించేందుకు శాస్త్రవేత్తలు సన్నాహాలు చేస్తున్నారు. గతేడాది ఇదే సంస్థ ప్రయోగించిన మొదటి ల్యాండర్ చంద్రుడి ఉపరితలంపై ఒరిగిపోయింది. మరోవైపు.. బ్లూ ఘోస్ట్‌తోపాటే నింగిలోకి వెళ్లిన 'హకుటో-ఆర్2'.. మే చివర్లో లేదా జూన్ మొదట్లో దిగనుంది. జాబిల్లిపై ల్యాండింగ్ కోసం ఐస్పేస్ చేస్తున్న రెండో ప్రయత్నమిది. రెండేళ్ల కిందట ప్రయోగించిన మొదటి ల్యాండర్ చందమామ ఉపరితలంపై కూలిపోయింది.

## గాజాకు మానవతా సాయాన్ని

# అడ్డుకుంటాం: ఇజ్రాయెల్



గాజాకు అందుతున్న మానవతా సాయాన్ని అడ్డుకుంటామని ఇజ్రాయెల్ స్పష్టం చేసింది. తొలిదశ కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు ఇజ్రాయెల్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, దీనికి హమాస్ నిరాకరించింది. దీంతో గాజాకు అందే మానవతాసాయాన్ని తాము అడ్డుకుంటామని ఇజ్రాయెల్ ప్రకటించింది. ఈ విషయాన్ని ఆ దేశ ప్రధాని కార్యాలయం ఆదివారం ఓ ప్రకటనలో వెల్లడించింది. తొలి దశ ఒప్పందం ముగియడంతో దాన్ని కొనసాగించే ప్రతిపాదనను మేము అంగీకరించాం. కానీ, హమాస్ నిరాకరించింది. ఈ నేపథ్యంలోనే గాజాలోకి వెళ్లే అన్ని వస్తువుల సరఫరాలను నిలిపివేయాలని ప్రధాని నెతన్యాహు నిర్ణయించుకున్నారు. మా బందీలను విడుదల చేయకుండా పూర్తిస్థాయి కాల్పుల విరమణకు అంగీకరించేది లేదు. ఈ ప్రతిపాదనకు అంగీకరించకపోతే హమాస్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆ ప్రకటనలో హెచ్చరించింది. ఇటీవల ఈజిప్ట్, ఖతార్ దేశాల మధ్యవర్తిత్వంలో ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య తొలిదశ కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఇది శనివారంతో ముగిసింది. ఈ క్రమంలోనే రంజాన్ సందర్భంగా తొలి దశ ఒప్పందాన్ని ఏప్రిల్ 20 వరకు పొడిగించాలని అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కోఫ్ ప్రతిపాదించారు. ఇందులో భాగంగా హమాస్ తమ ఆధీనంలోని పలువురు బందీలను విడుదల చేయాల్సి ఉంటుందని ఇజ్రాయెల్ తెలిపింది. దీనికి హమాస్ నిరాకరించింది. ఈ క్రమంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. దీనిపై హమాస్ స్పందించాల్సి ఉంది. ఇదిలా ఉండగా.. రెండో దశ కాల్పుల విరమణకు సంబంధించిన చర్చలు కైరోలో కొనసాగుతున్నాయి.

# బొలీవియాలో రెండు బస్సులు ఢీ..

## - 37 మంది మృతి, 39 మందికి గాయాలు



బొలీవియాలో రెండు బస్సులు ఢీకొనడం వల్ల 37 మంది ప్రయాణికులు మృతిచెందారు. మరో 39 మంది గాయపడ్డారు. బస్సుల్లో చిక్కుకున్న వారిని పోలీసులు అతికష్టం మీద బయటకు తీసుకొచ్చారు. వెంటనే వారిని సమీప ఆస్పత్రికి తరలించారు.

బొలీవియా దేశంలోని పొటోసీ ప్రాంతంలో ఉన్న ఉయుని- కొల్చాని రహదారిపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఒక బస్సును రోడ్డుపై తప్పుడు లేన్‌లో నడిపినందు వల్లే ఈ యాక్సిడెంట్ జరిగిందని అధికారులు తెలిపారు. తప్పుడు లేన్‌లోకి ప్రవేశించిన బస్సును, ఎదురుగా వచ్చిన మరో బస్సు ఢీకొట్టిందని చెప్పారు. గాయపడిన వారికి ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. చనిపోయిన వారి డెడ్‌బాడీలకు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబీకులకు అప్పగించనున్నారు. బొలీవియా దేశంలో పర్వతాలు, కొండలు ఎక్కువ. వాటిపై నిర్మించిన రోడ్లు అంత సక్రమంగా ఉండవు. దీంతో తరుచుగా ఇలాంటి ప్రమాదాలు జరుగుతుంటాయి. పైగా అక్కడి వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పెద్దగా పాటించరు. ఈ ఘటనలో ఆవిషయం స్పష్టంగా తెలిసిపోయింది. బొలీవియాలో ఏటా రోడ్డు ప్రమాదాల్లో 1400 మంది ప్రాణాలు కోల్పోతుంటారు.

బొలీవియాలోని ఉయుని నగరం చాలా ఫేమస్. ఇక్కడికి ఏటా వేలాది మంది టూరిస్టులు వస్తుంటారు. ఉయుని నగరం, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో నేల వైట్ కలర్‌లో ఉంటుంది. దీనికి కారణం నేలలోని ఉప్పు ధాతువు, ఖనిజాలు. సూర్యకిరణాలు పడగానే ఇక్కడి నేల తెల్లగా మెరిసిపోతుంది. ఉయుని ప్రాంతంలో క్వినోవా పంట సాగు, లామా జంతువుల పెంపకం, గొర్రెల పెంపకం అనేవి ప్రజలకు ప్రధాన జీవనాధారాలు.

బొలీవియా దేశం పేరు విషయానికి వస్తే.. పెద్ద చరిత్రే ఉంది. వెనెజులాకు చెందిన నేత సైమన్ బొలీవర్ గౌరవార్థం ఈ దేశానికి బొలీవియా అని పేరు పెట్టుకున్నారు. స్పానిష్ అమెరికన్ యుద్ధాలు జరిగిన టైంలో సైమన్ బొలీవర్ బొలీవియా ప్రాంతాన్ని నియంత్రించేవాడు. ఆయనకు నాటి వెనెజులా పాలకులు రెండు ఆప్షన్లు ఇచ్చారట. "మీ నియంత్రణలో ఉన్న చార్కస్ (ప్రస్తుత బొలీవియా) ప్రాంతాన్ని పెరూ దేశంలో కలపండి. లేదంటే దాన్ని ప్రత్యేక దేశంగా ఏర్పాటు చేయండి" అనేవి ఆ ఆప్షన్లు. వీటిలో ప్రత్యేక దేశం ఏర్పాటు ఆప్షన్‌కే సైమన్ బొలీవర్ మొగ్గుచూపారు. అందుకే ఈ దేశానికి ఆయన పేరు పెట్టారు. తొలుత ఈ దేశానికి 'రిపబ్లిక్ ఆఫ్ బొలీవర్' అని పేరు పెట్టారు. రొములస్ అనే పాలకుడి పేరిట రోమ్ నగరం ఏర్పడింది. బొలీవర్ పేరిట ఏర్పడిన దేశం పేరు కాలక్రమంలో బొలీవియాగా మారింది.

# తిప్పేసిన వరుణ్ చక్రవర్తి

- తొలిసారి వన్డేల్లో ఐదు వికెట్ల ఘనత
- న్యూజిలాండ్‌పై భారత్ ఘన విజయం
- ఛాంపియన్స్ ట్రోఫీలో కొనసాగిన టీమిండియా జైత్రయాత్ర
- గ్రూప్-ఏలో అగ్రస్థానం
- 4న ఆస్ట్రేలియాతో సెమీస్ పోరు



శ్రేయస్ అయ్యర్..






దుబాయ్: ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో విజయం సాధించి గ్రూప్-ఏ టాపర్‌గా సగర్వంగా సెమీఫైనల్‌కు చేరింది. న్యూజిలాండ్‌తో ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా చెలరేగిన టీమిండియా 44 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో మంగళవారం జరిగే సెమీఫైనల్లో ఆస్ట్రేలియాతో టీమిండియా తలపడనుంది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 249 పరుగులు చేసింది. శ్రేయస్ అయ్యర్(98 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 79) హాఫ్ సెంచరీతో రాణించగా.. అక్షర్ పటేల్(61 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 42), హార్దిక్ పాండ్యా(45 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 45) కీలక ఇన్నింగ్స్ ఆడారు. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ(5/42) ఐదు వికెట్లు తీయగా.. కైల్ జెమీసన్, విల్ రూర్కీ, మిచెల్ సాంట్నర్, రచిన్ రవీంద్ర తలో వికెట్ తీసారు.

అనంతరం న్యూజిలాండ్ 45.3 ఓవర్లలో 205 పరుగులకు ఆలౌటై ఓటమిపాలైంది. కేన్ విలియమ్సన్(120 బంతుల్లో 7 ఫోర్లతో 81) మినహా మరే బ్యాటర్ రాణించలేదు. వరుణ్ చక్రవర్తి (5/42) ఐదు వికెట్లతో న్యూజిలాండ్ పతనాన్ని శాసించగా.. కుల్దీప్ యాదవ్(2/56) రెండు వికెట్లు పడగొట్టాడు.హార్దిక్ పాండ్యా,అక్షర్ పటేల్,రవీంద్ర జడేజా తలో వికెట్ తీసారు.

### అక్షర్ పటేల్ స్టన్నింగ్ క్యాచ్..

లక్ష్యఛేధనలో న్యూజిలాండ్‌కు శుభారంభం దక్కలేదు. ఆరంభంలోనే హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో రచిన్ రవీంద్ర(6)ను అక్షర్ పటేల్ స్టన్నింగ్ క్యాచ్‌తో పెవిలియన్ చేర్చాడు. తరువాత క్రీజులోకి వచ్చిన కేన్ మామతో కలిసి విల్‌యంగ్ ఆచితూచి ఆడాడు. దాంతో పవర్ ప్లేలో కివీస్ వికెట్ నష్టానికి 44 పరుగులు చేసింది. పవర్ ప్లే ముగిసిన వెంటనే రోహిత్ శర్మ స్పిన్నర్లను బరిలోకి దించి న్యూజిలాండ్‌ను దెబ్బతీసాడు. విల్ యంగ్(22)ను వరుణ్ చక్రవర్తి క్లీన్ బౌల్డ్ చేయగా.. ఆ మరుసటి బంతికే డారిల్ మిచెల్ ఇచ్చిన క్యాచ్‌ను కేఎల్ రాహుల్ వదిలేసాడు. దాంతో కేన్ విలియమ్సన్‌తో కలిసి అతను మూడో వికెట్‌కు 44 పరుగులు జోడించాడు.

### తిప్పేసిన వరుణ్ చక్రవర్తి

డారిల్ మిచెల్(17)ను కుల్దీప్ యాదవ్ ఔట్ చేయగా.. టామ్ లాథమ్(14)ను జడేజా పెవిలియన్ చేర్చాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా మరోవైపు కేన్ విలియమ్సన్ పరుగులు రాబట్టాడు. 77 బంతుల్లో అతను హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. గ్లేన్ ఫిలిప్స్, మైకేల్ బ్రేస్‌వెల్‌లను వరుస ఓవర్లలో ఎల్బీగా వరుణ్ చక్రవర్తి ఔట్ చేశాడు. మైకేల్ బ్రేస్‌వెల్ రివ్యూ తీసుకోకుండా మూల్యం చెల్లించుకున్నాడు. రిప్లేలో బంతి వికెట్లను మిస్సైనట్లు తేలింది.

సెంచరీ దిశగా సాగిన కేన్ మామను అక్షర్ పటేల్ కీపర్ క్యాచ్‌గా ఔట్ చేసి భారత విజయాన్ని ఖాయం చేశాడు. మిచెల్ సాంట్నర్ పోరాడినా.. అతన్ని క్లీన్ బౌల్డ్ చేసిన వరుణ్ చక్రవర్తి.. అదే ఓవర్‌లో మ్యాట్ హెన్రీ క్యాచ్ ఔట్ చేసి ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. వన్డేల్లో వరుణ్ చక్రవర్తికి ఇదే తొలి ఐదు వికెట్ల ఘనత. ఆఖరి వికెట్‌గా విల్ ఓరూర్కీని కుల్దీప్ యాదవ్ ఔట్ చేసి భారత విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు.

### కోహ్లిని అధిగమించిన శ్రేయస్ అయ్యర్..

టీమిండియా బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ మరోసారి తనకొచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. ప్రస్తుతం ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్ లో కష్టాల్లోకి వెళ్లిన జట్టును కాపాడాడు. ఒత్తిడి పరిస్థితుల్లో క్రీజలోకి వచ్చిన అతడు ధనాధన్ ఇన్నింగ్స్ తో అదరగొట్టాడు. జట్టు 30/3 కష్టాల్లో పడిన సమయంలో క్రీజులోకి వచ్చిన శ్రేయస్... 98 బంతుల్లో 7 ఫోర్లు 2 సిక్స్ లతో అర్ధ శతకం (79 పరుగులు) నమోదు చేశాడు. ఈ ఇన్నింగ్స్ తో తాను బెస్ట్ మిడిలార్డర్ బ్యాటర్ అని మరోసారి నిరూపించాడు. అయ్యర్.. నెం.4 స్థానంలో కోహ్లీ రికార్డును బ్రేక్ చేశాడు. ఆ స్థానంలో విరాట్ 15 సార్లు హాఫ్ సెంచరీలు చేస్తే.. అయ్యర్ 16 సార్లు సాధించాడు. తద్వారా జోరూట్, బ్రియాన్ లారా రికార్డును సమం చేశాడు. ఈ జాబితాలో రాస్ టేలర్ (65 హాఫ్ సెంచరీలు) అగ్రస్థానంలో ఉన్నాడు.

### న్యూజిలాండ్‌పై వరుసగా రెచ్చిపోతూ..

ఇప్పుడే కాదు గతంలోనూ న్యూజిలాండ్ పై అయ్యర్‌కు మంచి రికార్డ్ ఉంది. 2023 వన్డే వరల్డ్ కప్ సెమీఫైనల్ లోనూ న్యూజిలాండ్ పై శ్రేయస్ సెంచరీ సాధించాడు. మొత్తమ్మీద న్యూజిలాండ్ పై 8 వన్డేల్లో 70.37 సగటుతో ఆయ్యర్ 563 పరుగులు చేశాడు.

### గత 11 వన్డే ఇన్నింగ్స్ లో నెం.4లో...

నెం.4 స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన ప్రతీసారి అయ్యర్ నిలకడగా రాణిస్తున్నాడు. ప్రస్తుత ఛాంపియన్స్ ట్రోఫీలో నెం.4 స్థానంలో భారత్ తరపున అత్యధిక వ్యక్తిగత స్కోరును (79) నమోదు చేశాడు. గత 11 వన్డే ఇన్నింగ్స్‌లో నెం.4లో అయ్యర్ స్కోర్లు 82(56), 77(87), 128(94), 105(70), 4(3), 59(36), 44(47), 78(64), 15(17), 56(67), 79(98)గా ఉన్నాయి.

### ఐసీసీ టోర్నమెంట్స్ లో నిలకడగా రాణిస్తూ..

ఐసీసీ టోర్నమెంట్స్ లోనూ శ్రేయస్ అయ్యర్ నిలకడగా రాణిస్తున్నాడు. ఐసీసీ ఈవెంట్లలో అతడు మొత్తం 14 ఇన్నింగ్స్ లో 61.81 యావరేజ్, 104.78 స్ట్రైక్ రేట్‌తో 680 పరుగులు చేశాడు. అందులో 2 శతకాలు, 5 అర్ధ శతకాలు ఉన్నాయి. గత ఎనిమిది ఇన్నింగ్స్‌లో 78.85 సగటు, 111.3స్ట్రైక్ రేట్‌తో 552పరుగులు చేశాడు.88(56), 77(87), 128(94), 105(70), 4(3), 15(17), 56(67), 79(98) స్కోర్లుగా ఉన్నాయి.

బ్లో అప్



అనుపమ

# ఒక రోజు ముందే పిచ్చెక్కిస్తారట

మ్యాడ్ స్క్వేర్ సినిమా విడుదల ఒక రోజు ముందుకు వచ్చేసింది. మార్చి 29 శనివారం ఈ సినిమా విడుదల కావాల్సి ఉంది. కానీ ఆ రోజు అమావాస్య కావడంతో మేకర్స్ ఒక రోజు ముందుగానే అంటే, మార్చి 28 శుక్ర వారమే సినిమాను విడుదల చేస్తున్నట్లుగా అధికారికంగా ప్రకటించారు. దీంతో మార్చి 28 బాక్సాఫీస్ వద్ద మంచి కాంపిటేషన్ ఉండబోతుంది. అదే రోజున హరి హర వీరమల్లు, రాబిన్ హుడ్ చిత్రాలు విడుదలకు ఉన్నాయి.

అయితే వీటిలో హరి హర వీరమల్లు సినిమా విడుదల డౌట్లో ఉంది. ఇంకా చిత్రీకరణ మిగిలి ఉండటంతో, ఆ సినిమా కచ్చితంగా ఈ డేటి కి రాదని మ్యాడ్ స్క్వేర్ మేకర్స్ ఫిక్సయ్యారు. అంతకు ముందు పవన్ కళ్యాణ్ సినిమా ఆ తేదీకి వస్తే, మా సినిమాను మరో తేదీకి వాయిదా వేసుకుంటామని నిర్మాత నాగవంశీ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఎలాగూ ఆ సినిమా రాదని క్లారిటీ వచ్చేయడంతో పాటు, అమావాస్య కూడా కలిసి వచ్చి, ఒక రోజు ముందుగానే ఈ సినిమాను థియేటర్లలోకి తీసుకురావాలని మేకర్స్ ఫిక్సయ్యారు.

ఈ ప్రీ పోన్‌పై నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ.. మా పంపిణీదారుల అభ్యర్థన, సపోర్ట్ ఒక రోజు ముందుగా మార్చి 28వ తేదీనే మ్యాడ్ స్క్వేర్ను థియేటర్లలోకి తీసుకు వస్తున్నాం. చివరి నిమిషంలో విడుదల తేదీ మార్చడానికి కారణం, మార్చి 29న అమావాస్య కావడమే. దీంతో పంపిణీదారులందరూ విడుదలను ముందుకు తీసుకెళ్లడం ఉత్తమమని అభిప్రాయపడ్డారు. ఆ నిర్ణయం పట్ల మేము కూడా ఏకీభవించాము. మా సినిమాతో పాటు విడుదలవుతున్న రాబిన్ హుడ్ సినిమా కూడా ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నామని తెలిపారు.





# 7న నెట్ ఫ్లిక్స్‌లో తండేల్

యువ సామ్రాట్ నాగ చైతన్య లేటెస్ట్ సంచలనం తండేల్ మూవీ ఓటీటీలోకి వచ్చేందుకు రెడీ అయింది. ఈ సినిమా నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ ఓటీటీ విడుదల తేదీతో నెట్ ఫ్లెక్స్ సంస్థ తండేల్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్ ప్రకారం ఈ సినిమా మార్చి 7 నుండి తెలుగు, హిందీ, తమిళ్, మలయాళ, కన్నడ భాషలలో నెట్ ఫ్లిక్స్ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది.

ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం, విడుదలైన అన్నిచోట్ల దుల్లగొట్టేసే రెస్పాన్స్ తక్కువ సమయంలోనే రూ. 100 కోట్ల క్లబ్‌లోకి చేరింది. ఇందులో ఉన్న కంటెంట్ కు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. సాయి పల్లవి నటన, చందూ మొండేటి దర్శకత్వ ప్రతిభ, గీతా ఆర్ట్స్ నిర్మాణ విలువలు అన్నీ కలిసి ఈ సినిమాను విజయ తీరానికి చేర్చాయి.

మరీ ముఖ్యంగా నాగ చైతన్య ఈ సినిమాతో నటన పరంగా మరో మెట్టు ఎక్కాడని అనిపించుకున్నాడు. ఎమోషనల్ సీన్స్‌లో అద్భుతంగా నటించాడనేలా అందరి ప్రశంసలు అందుకున్నాడు. మరో వైపు పైరసీ భూతం కూడా ఈ సినిమాను వెంటాడింది. అయినా కూడా థియేటర్లలో నిలబడి ఘన విజయం అందుకుందీ చిత్రం.

మరి థియేటర్లలో బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకున్న ఈ సినిమా ఓటీటీలో ఎలాంటి స్పందనను రాబట్టుకుంటుందో తెలియాలంటే మాత్రం మార్చి 7 వరకు వెయిట్ చేయాల్సిందే. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్ పై బన్నీవాసు ఈ చిత్రాన్ని నిర్మించారు.

# స్టార్ హీరోలపై మోనాలిసా క్రేజీ కామెంట్స్!



మోనాలిసా.. ఈ మధ్య సోషల్ మీడియాలో విపరీతంగా పాపులారిటీ తెచ్చుకున్న అతి సాధారణ సెన్సేషనల్ బ్యూటీ. అయితే, సడెన్ గా సెన్సేషన్‌గా మారిన మోనాలిసా ఇంటర్వ్యూస్ కోసం నిత్యం మీడియా వెంట పడుతూ ఉంది. దానికి తగ్గట్టుగానే మోనాలిసా కూడా రోజూ ఏవో ఛానెల్స్ కు ఇంటర్వ్యూలు ఇస్తూనే ఉంది. ఈ క్రమంలో తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో బాలీవుడ్ స్టార్ హీరోల పై క్రేజీ కామెంట్స్ చేసింది. బాలీవుడ్ స్టార్లు సల్మాన్ ఖాన్, సన్ని డియోల్‌ను కలవాలని ఉందని, వారు అంటే తనకు ప్రాణం అని, ఎప్పటికైనా వారి పక్కన కలిసి నటించాలని మోనాలిసా చెప్పుకొచ్చింది. ముఖ్యంగా తాను సల్మాన్ కి బిగ్ ఫ్యాన్ అని కూడా ఆమె తెలిపింది.

పనిలో పనిగా మోనాలిసా.. హీరోయిన్లు కంగనా రనౌత్, సోనాక్షి సిన్హా నుంచి తాను స్ఫూర్తి పొందుతానని చెప్పింది. తాను హీరోయిన్‌గా వారి స్థాయికి చేరుకోవాలని ఆమె ప్లాన్ చేసుకుంటుందట. ఇక ఈ జనరేషన్ నటులు వరుణ్ ధవన్, టైగర్ ష్రాఫ్ గురించి తనకు పెద్దగా తెలియదని మోనాలిసా చెప్పారు. అన్నట్టు తనకు సినిమాల్లో అవకాశం ఇస్తానని చెప్పిన సనోజ్ మిశ్రా తనను కూతురిలా చూసుకుంటారని, ఆయనతో తన జర్నీ చాలా బాగుందని.. ఆయన వల్ల తనకు చాలా మేలు జరిగిందని ఆమె తెలిపింది.

# బుకింగ్స్‌లో 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' ర్యాంపేజ్!



మన టాలీవుడ్‌లో ఉన్నటువంటి పలు బ్యూటిఫుల్ మల్టీస్టారర్ చిత్రాల్లో సూపర్ స్టార్ మహేష్ బాబు అలాగే విక్టరీ వెంకటేష్ కలయికలో దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల తెరకెక్కించిన బ్యూటి ఫుల్ చిత్రం "సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు" తప్పకుండా ఉంటుంది. అప్పట్లో డీసెంట్ వసూళ్లు ఈ చిత్రం అందుకుంది కానీ ఈ సినిమాలోని లోతు జెనరేషన్ మారిన తర్వాత చాలా మందికి అర్థం అయ్యింది. ఈ సమయంలో కానీ ఈ ఫ్యామిలీ డ్రామా వచ్చి ఉంటే ఇంకా పెద్ద హిట్ అయ్యి ఉండేది అని చాలా మంది నమ్ముతున్నారు. ఇక ఎట్టకేలకి రీరిలీజ్ కి వస్తున్న ఈ చిత్రంకి క్రేజీ రెస్పాన్స్ వస్తుంది. బుక్ మై షోలో హవర్లీ బుకింగ్స్‌లో నాలుగు వేల 700 టికెట్స్‌కి పైగా తెలుగు రాష్ట్రాల్లో నమోదు అవుతుండడం విశేషం. దీనితో ఈ సినిమా కోసం ఆడియెన్స్ ఎంతలా ఎదురు చూస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇక ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ సంగీతం అందించగా మణిశర్మ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించారు. అలాగే దిల్ రాజు నిర్మాణం వహించిన ఈ చిత్రాన్ని మేకర్స్ ఈ మార్చ్ 7న రీరిలీజ్ కి తీసుకొస్తున్నారు.

# కృష్ణవేణి ఎందరికో ఆదర్శం, మార్గదర్శకం

చలన చిత్ర నటిగా, నిర్మాతగా, నేపధ్య గాయనిగా శోభనాచల స్టూడియో అధినేతగా కృష్ణవేణికి తెలుగు సినిమారంగంలో ఓ సువర్ణ అధ్యాయమే ఉంది. మీర్జాపురం రాజావారిని వివాహం చేసుకొని తెలుగు సినిమారంగంలో బహుముఖాలుగా ఎదిగిన నటీమణి కృష్ణవేణి అని పేర్కొన్నారు భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు. శ్రీమతి కృష్ణవేణి సంస్మరణ సభ హైదరాబాద్, ఫిలింనగర్ లో ఆదివారం

ఈ కార్యక్రమంలో వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. ఆ నాటి నటీమణులందరూ ప్రతిభావంతులేనని, నటనతో పాటు, పాటలను కూడా స్వయంగా పాడుకునేవారని, కృష్ణవేణి విలక్షణమైన నటి అని అన్నారు. 1949లో ఎల్.వి. ప్రసాద్ దర్శకత్వంలో నిర్మించిన మనదేశం చిత్రంలో నందమూరి తారకరామారావును పరిచయం చేసిన ఘనత కృష్ణవేణిదేనని, అలాగే అక్కినేని నాగేశ్వరరావుతో కీలుగుఱ్ఱంతో స్టార్ స్టేటస్ కూడా మీర్జాపురం రాజా, కృష్ణవేణి దంపతుల వల్లనే వచ్చిందని వెంకయ్యనాయుడు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

మనదేశం వజ్రోత్సవ వేడుకలు విజయవాడలో జరిగినప్పుడు శ్రీమతి కృష్ణవేణి పాల్గొన్నారని, ఆమెను




సత్కరించే అవకాశం తనకు వచ్చిందని వెంకయ్యనాయుడు చెప్పారు. 101 సంవత్సరాల పరిపూర్ణమైన జీవితాన్ని గడిపి ఎందరో నటీనటులకు ఆదర్శంగా, మార్గదర్శకంగా కృష్ణవేణి ఉన్నారని వెంకయ్యనాయుడు చెప్పారు. కృష్ణవేణమ్మ జీవితంపై సీనియర్ జర్నలిస్ట్ భగీరథ అద్భుతమైన షార్ట్ ఫిల్మ్ ని రూపొందించారని ఈ సందర్భంగా భగీరథను వెంకయ్యనాయుడు అభినందించారు.

ఎన్.టి.ఆర్. కమిటీ చైర్మన్ టి.డి. జనార్ధన్ మాట్లాడుతూ.. ఎన్.టి. రామారావును సినిమా రంగానికి పరిచయం చేసిన కృష్ణవేణమ్మ అంటే మా అందరికీ ఎంతో అభిమానమని, అందుకే ఆమె సంస్మరణ దినోత్సవాన్ని ఎన్.టి.ఆర్. కమిటీ సభ్యులు పూనుకొని చేయటం జరిగిందని చెప్పారు.

నందమూరి మోహనకృష్ణ, రామకృష్ణలు మాట్లాడుతూ.. తమ తండ్రిని సినిమా రంగానికి పరిచయం చేసిన కృష్ణవేణమ్మ సంస్మరణ సభలో తాము కూడా భాగస్వాములైనందుకు గర్విస్తున్నామని. ఆమె అంటే నందమూరి వంశాభిమానులందరికీ అభిమానమని చెప్పారు.

అక్కినేని రమేష్ ప్రసాద్ మాట్లాడుతూ.. మీర్జాపురం రాజావారు, కృష్ణవేణి దంపతులంటే తమ కుటుంబానికి ఎంతో అభిమానమని, తన తండ్రి ఎల్.వి. ప్రసాద్ దర్శకత్వంలో నందమూరి తారక రామారావును సినిమా రంగానికి వీరిద్దరే పరిచయం చేయటం అదొక చరిత్ర అని చెప్పారు.

ఇంకా ఈ సభలో మాగంటి మురళీమోహన్, డా. పరుచూరి గోపాలకృష్ణ, నిర్మాతలు కె.ఎస్. రామారావు, కైకాల నాగేశ్వరరావు, తుమ్మల ప్రసన్న కుమార్, కాట్రగడ్డ ప్రసాద్, రోజా రమణి, పూర్ణ విశ్వనాథ్, గుమ్మడి గోపాలకృష్ణ, అక్కినేని వెంకట్, అక్కినేని నాగసుశీల తదితరులు ప్రసంగించారు. శ్రీమతి కృష్ణవేణి సంస్మరణ సభకు తెలుగు సినిమారంగంలో నటీనటులు, సాంకేతిక నిపుణులు తరలివచ్చి ఆమెకు నివాళులు అర్పించారు. కృష్ణవేణమ్మ మునిమనవరాలు డా. సాయిప్రియ జాస్తి వందన సమర్పణ చేశారు.